ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY


5

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు

జిల్లా వార్తలు

ఆదివారం 9 మార్చి 2025





విద్యుద్దీప వెలుగుల్లో రంగనాథుడి ఆలయం

నా ఆకాంక్షలు, లక్ష్యాలు వేరు..

ముందున్న సవాళ్లు వేరు!

- భూ సమస్యలు, కబ్జాలు ఇక్కడ ఎక్కువే
- కాబట్టి వాటి పరిష్కారమే ముఖ్యం
- ఆ తర్వాతే నా ప్రణాళికలు అమలు
- కందుకూరు సబ్‌కలెక్టర్ శ్రీపూజ

INTERVIEW

"కందుకూరు వంటి వెనుక బడిన ప్రాంతం అభివృద్ధి కోసం నేను కొన్ని లక్ష్యాలు పెట్టుకున్నా. అయితే క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే భూ సమస్యలే ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి ఆ సమస్యలు పరిష్కరించి పేదవారికి న్యాయం చేయడమే నా మొదటి లక్ష్యం' అని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ అన్నారు. భూ సమస్యలు, భూముల కబ్జాలకు సంబంధించిన సమస్యలు, అధికారుల తప్పిదాల వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించటంలో తలమునకలై ఉన్నట్లు చెప్పారు. కందుకూరు రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి పలు అంశాలపై ఆమె 'ఆంధ్రజ్యోతి'తో ముచ్చటించారు. ఆ వివరాలు...

? మరి మిగతా భూ సమస్యల సంగతేంటి

! అనేక భూ సమస్యలు పత్రికల ద్వారా, ప్రజాప్రతినిధుల ద్వారా నా దృష్టికి వచ్చి ఉన్నాయి. మరికొన్ని బాధిత రైతుల ద్వారా కూడా తెలిశాయి. ఒక్కో సమస్య పరిశీలన కోసం వెళ్తే మరికొన్ని సమస్యలు వెలుగుచూస్తున్నాయి. అన్నిటినీ పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తాను.

? కందుకూరు ప్రగతికి మీ లక్ష్యాలు

! కందుకూరు డివిజన్ బాగా వెనుకబడిన ప్రాంతం కనుక ఇక్కడ మహిళా సాధికారత కోసం, చిన్నారుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలనుకున్నా. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు కూడా సిద్ధం చేసుకున్నాను. అయితే ఇక్కడ బాధ్యతలు చేపట్టాక భూ సమస్యలు పరిష్కారానికే సమయం సరిపోవడం లేదు.



? భూ సమస్యలు అంత ఎక్కువగా ఉన్నాయా

! ఈ ప్రాంతంలో భూ సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. ముఖ్యంగా భూ కబ్జాలు, భూ రికార్డుల తారుమారు వంటివి మా దృష్టికి వస్తున్నాయి. అలాగే అధికారులు చేసిన ఆన్‌లైన్ తప్పిదాల కారణంగా నిరుపేద రైతులు అవస్థలు పడుతున్నారు. మా భూమి మాకుకాకుండా పోతుందేమోనన్న ఆందోళనతో ఎంతోమంది నావద్దకు వస్తున్నారు. దీంతో నేను పెట్టుకున్న లక్ష్యాలు వేరైనా ముందు భూసమస్యల పరిష్కారం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు మేలు చేయాలని సంకల్పించాను.

? మరి ఆ ప్రయత్నంలో సఫలీకృతం కాగలుగుతున్నారా?

! ఇప్పటికే కొన్ని సమస్యలు పరిష్కరించగలిగాము. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న గర్భకండ్రిక భూముల సమస్యకు ఇటీవల పరిష్కారం లభించింది. త్వరలోనే ఆయా గ్రామాలలో గ్రామసభలు పెట్టి హేతుబద్ధంగా రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోనున్నాం. అలాగే భూకబ్జాలు, ఆన్‌లైన్ తప్పిదాలకు సంబంధించి మా దృష్టికి వచ్చిన అనేక కేసులను పరిష్కరించగలిగా. పోర్టు అనుబంధ పరిశ్రమల కోసం జరుగుతున్న భూసేకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా ఈ ప్రాంత రైతులకు మేలు జరిగేలా నావంతు బాధ్యతలను నిర్వర్తిస్తుండటం సంతృప్తికరంగా ఉంది.

? రామాయపట్నం పోర్టు, అనుబంధ పరిశ్రమల భూసేకరణ సంగతేమిటి

! భూసేకరణ అధికారిగా వేరేవారు ఉన్నారు. సబ్ కలెక్టరుగా ఈప్రాంత రైతులకు అన్యాయం జరగకుండా చూడటం కోసమే నా ప్రయత్నాలు ఉంటాయి. భూ పరిహారం చెల్లింపులో ఒకరి బదులు మరొకరి బ్యాంకు ఖాతాకు జమకావటం, తక్కువ మొత్తం జమకావటం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నందున పరిశీలన చేసి ఈ ప్రాంత రైతులకు మేలు జరిగేలా ప్రయత్నిస్తాను. అలాగే పునరావాసం, ఇతర అంశాలను పరిశీలించి ప్రజలకు మేలుజరిగేలా చేస్తాను. ఇక పరిహారం విషయం ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం జరుగుతుంది.

- కందుకూరు, (ఆంధ్రజ్యోతి)



రంగనాథుడి సన్నిధిలో నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

- 15న శ్రీవారి కల్యాణం, 16న రథోత్సవం
- విస్తృత ఏర్పాట్లు చేస్తున్న అధికార యంత్రాంగం

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని పెన్నానది ఒడ్డున వెలసి ఉన్న తల్పగిరి రంగ నాథస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభం కానున్నా యి. 20వ తేదీ వరకు వైభవంగా జరిగే ఈ ఉత్సవాలకు అధి కారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆదివారం రాత్రి అంకురా ర్పణ కార్యక్రమంలో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. సోమ వారం ఉదయం ధ్వజారోహణం, రాత్రి శేషవాహనంపై స్వామి వారు విహరిస్తారు. 11వ తేదీ ఉదయం సూర్యప్రభ, రాత్రి హంసవాహనం, 12న ఉదయం సింహ, రాత్రి చంద్రప్రభ వాహనం, 13న ఉదయం పల్లకీ (వెణ్ణ తాళి) రాత్రి హనుమంతసేవ, 14న సాయంత్రం పూలంగిసేవ, రాత్రి బంగారు గరుడ సేవ, 15వతేదీ ఉదయం పూలంగిసేవ, రాత్రి శ్రీవారి కల్యాణం, ఆ తర్వాత గజవాహన సేవ ఉంటుంది. 16వ తేదీ ఉదయం రథోత్సవం, పూలంగి సేవ, రాత్రి పొన్నవాహనం సేవ, 17న ఉదయం తిరుప్పావైనాడల్, రాత్రి అశ్వవా హనం, 18న ఉదయం ముసుగుల సేవ, చక్రస్నానం, తీర్థవాది, సాయంత్రం పుణ్యకోటి విమానం. 19న సాయంత్రం పుష్పయాగం, రాత్రి దవనోత్సవం, రాత్రి ధ్వజావరోహణం, 20న రాత్రి తెప్పోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి.

బిలకూట క్షేత్రంలో నేటి నుంచి ఉత్సవాలు

బిట్రగుంట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : కొండబిట్రగుంటలోని బిలకూట క్షేత్రంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభం కానున్నాయి. కావలి ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి, ఆర్డీవో వంశీకృష్ణల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరానుండటంతో కొండబిట్రగుంట, కొత్తూరు గ్రామాల మధ్య లింక్ రోడ్డు, పాతబిట్రగుంట, గౌరవరం మధ్య పంచాయతీ రోడ్డు మరమతు పనులు జోరుగా సాగుతున్నాయి. అలాగే ముంగమూరు జాతీయ రహదారి నుంచి పాతబిట్రగుంట వరకు వీధి దీపాలకు విద్యుత్ లైన్ల ఏర్పాటు దాదాపుగా పూర్తి అయింది. కాగా, ఆదివారం ఉదయం 8 గంటలకు గిరిప్రదక్షిణ ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది స్వామివారి చిత్రపటంతో కాకుండా ఉత్సవ విగ్రహాలతో గిరి ప్రదక్షిణ ఉంటుంది. సాయంత్రం స్వామివారికి పూలంగి సేవ, మేదిని (భూమి) పూజ, రాత్రి అంకురార్పణ కార్యక్రమాలు ఉంటాయి. సోమవారం ఉదయం తిరుమంజనం, సాయంత్రం పూలంగి సేవ, రాత్రి ధ్వజారోహణం, కొడిముద్దలు, శేషవాహణ సేవ ఉంటుంది. 11న సాయంత్రం పూలంగి సేవ, రాత్రి హనుమంత సేవ, 12న ఉదయం మోహిని ఉత్సవం, రాత్రి గరుడసేవ, 13న ఉదయం మొక్కుబడులు, సాయంత్రం చందన అలంకరణ, తెప్పోత్సవం, గజవాహనసేవ జరుగుతుంది. 14వ తేదీ ఉదయం స్వామి, అమ్మవార్ల కల్యాణం, సాయంత్రం రథోత్సవం, పూలంగిసేవ, రాత్రి అశ్వవాహనం, 15వ తేదీ సాయంత్రం పుష్పయాగం, రాత్రి స్వామివారి ఏకాంత సేవ, ధ్వజావరోణ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి.



● ఏర్పాట్ల పరిశీలన

శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి, అధికారులు పరిశీలించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అదనపు లోడ్ త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్‌లు ప్రారంభించారు. అనంతరం రథం తిరిగే ప్రాంతాలను పరిశీలిం చారు. శ్రీవారి నిజపాదాల కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించా రు. ఈ కార్యక్రమంలో ఈవో రాధాకృష్ణ టీడీపీ నాయకులు రాజకుమార్, నాగేశ్వరావు, వెంకటేశ్వరరెడ్డి, విజయ్‌కుమార్ యాదవ్, సుధీర్‌బాబు పాల్గొన్నారు.

కోరం లేక జడ్పీ సమావేశం వాయిదా

నెల్లూరు (జడ్పీ), మార్చి 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జడ్పీ సమావేశ మందిరంలో శనివారం ఉదయం 11 గంటలకు సమావేశం జరిగింది. బడ్జెట్‌తోపాటు గృహనిర్మాణం, డ్వామా, వైద్య, ఆరోగ్య శాఖలపై సమీక్ష చేయాల్సి ఉంది. అయితే శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్స వం కావడం, ఆ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం, వాటికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులంతా హాజరవడంతో జడ్పీ సమావేశానికి సభ్యులు ఎవరూ రాలేదు. దీంతో కోరం లేక సమావే శాన్ని వాయిదా వేస్తున్నట్లు అరుణమ్మ ప్రకటించారు. కాగా, మహిళా దినోత్సవం సందర్భంగా పలువురిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

మండుతున్న ఎండలు.. పెరుగుతున్న విద్యుత్ వినియోగం

నెల్లూరు (జడ్పీ), (ఆంధ్రజ్యోతి) : పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు పోటీగా విద్యుత్ వినియోగం కూడా పెరిగిపోతోంది. ఈ నెల ఆరంభం నుంచి ఎండలు మండిపోతుండటంతో ఉప శమనం కోసం ప్రజలు విద్యుత్ పరికరా లను విరిగా వినియోగిస్తున్నారు. గృహా లు, కార్యాలయాలు, దుకాణాలు ఇలా అన్ని భవనాలలో ఏసీలు, ఫ్యానులు, కూలర్ల వాడకం అధికమైంది. దీంతో పగటిపూట కంటే రాత్రిపూట కరెంటు వాడకం మరింత ఎక్కువగా ఉంటోంది. జిల్లాలో విద్యుత్ కోతలు విధించనప్పటికి విని యోగం మాత్రం క్రమేపి పెరిగిపో తోంది. గత ఏడాది మార్చి మొదటి వారంలో 7.726 మిలియన్ యూనిట్ల వాడకం ఉండగా ఈ ఏడాదిలో ఆ వాడకం 9.488 మిలియన్ యూనిట్లకు పెరిగింది. ఫిబ్రవరి 1న 8.030 మిలి యన్ యూనిట్ల వాడకం ఉండగా 10వ తేదీకి ఆ వాడకం 9.488 మిలియన్ యూనిట్లకు పెరిగింది. అలాగే మార్చి నెలలో 1న కొంత మేర తగ్గి 8.863 మి.యూ, 2న 8.821, 3న 8.994, 4న 9.223, 5న 9.133 మిలి యన్ యూని ట్లుగా నమోద యింది. ఏప్రిల్, మే నెలలో ఈ వాడకం మరింత పెరగనుంది.



నగర పంచాయతీగా వింజమూరు

ఉదయగిరి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : ఉదయగిరి నియోజకవర్గంలో వింజమూరుది ప్రత్యేకస్థానం. వ్యాపార, విద్యాసంస్థలు, వ్యవసాయ పరంగా అభివృద్ధి చెందడమే గాక ఏడాదికేడాది పట్టణ జనాభా పెరుగుతూనే ఉంది. అందుకు అనుగుణంగా నగర పంచాయతీ మార్చాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. గత టీడీపీ ప్రభుత్వంలో (2014-19) వింజమూరును నగర పంచాయతీగా తీర్చిదిద్దాలని ప్రతిపాదనలు సైతం వెళ్లాయి. అయితే, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను పక్కన పెట్టేసింది. ప్రస్తుత కూటమి ప్రభు త్వం అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వింజమూరు పట్టణ అభి వృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణాన్ని నగర పంచా యతీగా మార్చేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పలు సమావేశాల్లో వెల్లడించారు.



● పంచాయతీ తీర్మానం

మేజర్ పంచాయతీ అయిన వింజమూరులో 2021 లెక్కల ప్రకారం 23 వేల మంది జనాభా ఉంది. ప్రస్తుతం ఆ సంఖ్య 42 వేల వరకు ఉంటుందని అంచనా. ఇటీవల పంచాయతీ సర్పంచ్ సుజన

కూటమి ప్రభుత్వంలో మళ్లీ తెరపైకి

అధ్యక్షతన జరిగిన పాలకవర్గ అత్యవసర సమావేశంలో పట్టణాన్ని నగర పంచాయతీగా మార్చాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. నగర పంచాయతీగా వింజమూరు మార్పు చెందింతే అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి ప్రత్యేక నిధులు మంజూరు కానుండటంతో రహదారులు, వీధిదీ పాలు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడుతుంది. అలాగే పట్టణంలో స్థలాలు, భూముల విలువ పెరిగి ప్రజ లు, రైతులు ఆర్థికంగా స్థిరపడే అవకాశాలు ఉంటాయి.

ప్రభుత్వానికి తీర్మాన ప్రతులు

వింజమూరు పంచాయతీని నగర పంచాయతీగా స్థాయి పెంచాలని కోరుతూ ఇటీవల పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ తీర్మాన ప్రతులను సర్పంచ్ సుజన ఎమ్మెల్యే సురేష్ ద్వారా ప్రభుత్వానికి పంపనున్నారు.

- శివకుమార్, పంచాయతీ ఈవో, వింజమూరు

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (ఆదివారం) : 6.23

సహరి (సోమవారం) : 5.05

జాతీయ లోక్‌అదాలత్‌లో 25,111 కేసుల పరిష్కారం

నెల్లూరు (లీగల్), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : జాతీయ లోక్‌అదాలత్ సందర్భంగా శనివారం జిల్లావ్యాప్తంగా 25,111 కేసులు పరిష్కారానికి నోచుకున్నాయి. లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఉదయం నెల్లూరులోని జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.యామిని లోక్ అదాలత్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ కేసుల్లో రాజీ అయ్యే అవకాశం ఉన్నప్పుడు రాజీ చేసుకోవడం ఇరు పార్టీలకు ఎంతో మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయాధికారులు కె. వెంకట నాగపవన్, ఎస్. శ్రీనివాస్, జి.స్వాతి, శారద, లావణ్య, కె.వాణి తదితరులు పాల్గొన్నారు. కాగా, లోక్ అదాలత్‌లో



కావలిలో కేసులను పరిష్కరిస్తున్న న్యాయాధికారి శోభ

రాష్ట్రస్థాయిలో జిల్లాకు ప్రథమస్థానం

అత్యధిక కేసుల పరిష్కారంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. వరుసగా ప్రథమ స్థానం దక్కడి ఇది ఐదవసారి. లోక్‌అదాలత్‌లో నెల్లూరులో 10,881 కేసులు, కోవూరులో 3,976, కావలిలో 2,615, ఉదయగిరిలో 1,550, అత్మకూరులో 2,168, గూడూరులో 341, వెంకటగిరిలో 2061, కోటలో 300, నాయుడుపేటలో 55, సూళ్లూరుపేటలో 1164 కేసులు మొత్తం 25,111 కేసులు పరిష్కరింపబడ్డాయి. ఈ సందర్భంగా రూ.2,64,53,501 బాధితులకు చెల్లించనున్నారు.

మహిళల ఆర్థిక పరిపుష్టే ప్రభుత్వ లక్ష్యం

- మహిళా దినోత్సవంలో మంత్రి ఫరూఖ్ వెల్లడి

నెల్లూరు (సాంస్కృతికం) మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించి అన్ని రంగాల్లో ముందంజలో రాణించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మైనార్టీ, న్యాయ వ్యవహారాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహమ్మద్ ఫరూక్ తెలిపారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబ రాలు నగరంలోని శ్రీవెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలో అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ఫరూక్ పాల్గొని ప్రారంభించారు. మహిళల కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మంత్రి వివరించారు. తొలుత సెల్ఫీ బూత్‌ను, మెప్మా బృందం ఏర్పాటు చేసిన స్టాళ్లను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. అలాగే పోలీసు, రిజర్వు బ్యాంకు, ఐసీడీఎస్, డీఆర్‌డీఏ స్టాళ్లు ఆకట్టుకున్నాయి.

● ఓర్పు - నేర్పు - సహనం మహిళల సొత్తు

కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఓర్పు - నేర్పు - సహనం వంటి గుణాలు మహిళలు సొత్తు అని అన్నారు. జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకొని బలపడే శక్తి మహిళలకే ఉందని స్పష్టం చేశారు. కుటుంబపరంగా ఎన్నో పాత్రలు పోషిస్తున్నా ఆత్మ విశ్వాసం మంచి ఆలోచనలు మనోధైర్యం, ఆత్మగౌరవం, ఏదైనా ఒక లక్ష్యాన్ని సాధించాలనే ధ్రుడ సంకల్పం ఉంటే దేన్నైనా సాధిస్తారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన మహిళా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మహిళలకు చెక్కు అందచేస్తున్న మంత్రి ఫరూఖ్, ఎమ్మెల్యే ప్రశాంతి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి, పక్కన కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ తదితరులు

● చదువుతోనే సమానత్వం

వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ మహిళలు బాగా చదువుకోవాలని చదువుతోనే అన్ని రంగాల్లో సమానత్వం సాధిస్తారని తెలిపారు. మహిళాభివృద్ధికి నాడు టీడీపీ బీజం వేస్తే నేడు కూటమి ప్రభుత్వం సారథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు రూ.440 కోట్ల మెగా చెక్కులను మంత్రి ఫరూఖ్ అందజేశారు. సుకన్య సమృద్ధి యోజన కింద 925 మందికి పాస్‌బుక్కులు, అంధులకు ఆర్థిక అక్షరాస్యత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ట్రైకార్ డైరెక్టర్ అనురాధ, డీఆర్‌డీఏ, మెప్మా, ఐసీడీఎస్ పీడీలు నాగరాజకుమారి, రాధమ్మ, సుశీల, డీఎంహెచ్ఓ సుజాత, పరిశ్రమల శాఖ జీఎం మారుతీప్రసాద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్, ప్రదీప్‌కుమార్, హ్యాండ్‌లూమ్ ఎండీ వరప్రసాద్, పలువురు జిల్లా అధికారులు పర్యవేక్షించారు.

ఒక్కరోజే 965 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

● జాయింట్ కలెక్టర్ కార్తీక్

నెల్లూరు (హరనాథపురం), (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా శనివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 965.080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం ప్రక టించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంట ల్లోగా రైతుల ఖాతాలకు డబ్బు జమ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యా ప్తంగా ఇప్పటి వరకు 2026.920 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు.

రేపు విశ్వహిందూ పరిషత్ నిరసన ర్యాలీ

నెల్లూరు (సాంస్కృతికం), (ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా రాయచోటిలో అన్యమతస్తులు పథకం ప్రకారం హిందువులపై చేస్తున్న దాడికి నిరసనగా సోమవారం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు అప్పల శ్రీధర్, దక్షిణాంధ్ర సహ గోరక్ష సమితి బాధ్యుడు పెరందూర్ శశికుమార్, ప్రధాన కార్యదర్శి ఏవీ రాజేంద్రప్ర సాద్, జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ గోపీనాథ్ ప్రకటనలో పేర్కొ న్నారు. ఈ ర్యాలీ ఉదయం 10గంటలకు టౌనుహాలు నుంచి కలెక్టరేట్ వరకు సాగుతుంద న్నారు. హిందువులు అందరూ తరలిరావాలని కోరారు

బ్లడ్‌వే

- నెల్లూరులో హైవేపై మూడు ప్రమాదాలు
- ఐదుగురి మృతి... ఇద్దరి పరిస్థితి విషమం

- వివరాలు 8లో..

13న ఏఎన్ఎం పదోన్నతి కౌన్సెలింగ్

నెల్లూరు (వైద్యం, ఆంధ్రజ్యోతి) : సచివాలయ ఏఎన్ఎంల పదోన్నతుల కౌన్సెలింగ్ 13న జరుగుతుందని డీఎంహెచ్‌వో సుజాత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సెలక్షన్ జాబితాలో ఏవైనా సర్టిఫికెట్లు ఉంటే ఈ నెల 10వ తేదీన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచిం చారు. పదోన్నతుల జాబితా కోసం spsnellore. ap.gov.in/notice/recruit-ment వెబ్‌సైట్ చూడాలని తెలిపారు.



కావలి: చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి, టీడీపీ నేతలు

మహిళల ఆర్థిక స్వావలంబనతోనే సమాజాభివృద్ధి

● ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ● మగువలకు సన్మానం

● కావలి, కందుకూరులో పొదుపు సభ్యులకు రుణాల చెక్కులు అందజేత

కందుకూరు : చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు, కమిషనర్ అనూష, పొదుపు సంఘాల లీడర్లు



కావలి టౌన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ఐసీడీఎస్ మాజీ రీజినల్ చైర్‌పర్సన్, టీడీపీ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీదేవిచౌదరి అధ్యక్షతన బృందావన కాలనీ కల్యాణ మండపం, ఐసీ డీఎస్, పొదుపు మహిళల సమక్షంలో రెడ్‌క్రాస్ భవనంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, ఆర్డీవో వంశీకృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వళన చేశారు. అనంతరం మండప ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి 18స్వయం సహాయక సంఘాలకు రూ.1.52కోట్లు విలువ చేసే చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో సౌజన్య, న్యాయవాది గొట్టిపాటి మనోరమ, సోమశిల ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు, టీడీపీ నాయకులు గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబు రావు, పోట్లూరి శ్రీనివాసులు, తిరివీది ప్రసాద్, ఏగూరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

● మహిళా రెడ్‌క్రాస్ విభాగం ఆధ్వర్యంలో..

రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ పర్యవేక్షణలో జరిగిన వేడుకలో ఎమ్మెల్యే పాల్గొని మహిళా పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, మొక్కలు అందించి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ ప్రముఖులు దాతలు బచ్చు వీరస్వామి, మోడరన్ నరసింహారావు, అరికట్ల మధుసూధన్‌రావు, చంద్ర, రెడ్‌క్రాస్ భాద్యులు రవికుమార్, పార్వతీశంకర్, ఇలీంద్ర శ్రీవాణి, జమున, షమ, హరనాథ్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే జనసేన కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్ వేడుకలో పాల్గొన్నారు.

● సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

స్థానిక టీడీపీ కార్యాలయంలో 87మంది లబ్ధిదారులకు రూ.93.62లక్షలను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెం కట క్రిష్ణారెడ్డి పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే రికార్డుస్థాయిలో రాష్ట్రంలో కావలి మూడోస్థానంలో నిలిచినట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టీడీపీ నేతలు గుత్తికొండ కిషోర్, పమిడి రవికుమార్ చౌదరి, మాలేపాటి నాగేశ్వరరావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, జ్యోతి బాబూరావు, ఆవుల రామక్రిష్ణ, ఉప్పాల వెంకట్రావు పాల్గొన్నారు.

● కందుకూరు:స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అనూష ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో 279గ్రూపుల మహిళలకు రూ.15.2కోట్ల రుణాల చెక్కును, రూరల్ మండలంలోని 45గ్రూపులకు రూ.5.26కోట్ల రుణ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.అనూష, సెర్ప్ ఏరియా కో ఆర్డినేటర్ సింహాద్రి, దామా మల్లేశ్వరరావు, వడ్డెళ్ల రవిచంద్ర, షేక్ రఫి, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, ముచ్చు శ్రీనివాసరావు, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, మురారిశెట్టి సుధీర్, చుండూరి శ్రీను పాల్గొన్నారు.

● పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో..

వివిధ సంఘాలతో పాటు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలోనూ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన మహిళలతో పాల్గొని కేకు కట్‌చేసి మహిళాదినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సౌజన్యను సత్కరించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో జరిగిన వేడుకలో నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) మహిళావిభాగం ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన వేడుకలో బీటీఏ నాయకులు బండి ధనమ్మ, అనూరాధ, ఈశ్వరమ్మ, మంగమ్మ, సుభాషిణి, అరుణ, షర్మిల, కావలి ఎంఈఓ బండి గోవిందయ్య పాల్గొన్నారు.

● కావలి: ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని సాంఘిక సంక్షేమవసతి గృహాల సముదాయంలో రెడ్‌క్రాస్, టీమ్ సేవియర్స్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో ఆర్డీవో ఎం.వంశీక్రిష్ణ పాల్గొని 139మంది విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేశారు. వసతిగృహ అధికారిణిలు ప్రసన్న, విజయలక్ష్మీ, సునీత, మంజులను సత్కరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బాధ్యులు రవిప్రకాష్, హరినారపరెడ్డి, వాణి, పార్వతి శంకర్, నయీమ్, ప్రణీత్, సౌందర్య, దీపికలు పాల్గొన్నారు.



లింగసముద్రం : మహిళలను సన్మానిస్తున్న ఏపీఎం సింహాద్రిరావు



వలేటివారిపాలెం : చిన్నారులతో అంగన్‌వాడీ కార్యకర్తలు



కొండాపురం: బహుమతి అందజేస్తున్న ఏపీఎం కాంతారావు, సీసీలు, సభ్యులు

● కావలి రూరల్: రూరల్ సీఐ జి.రాజేశ్వరరావు స్థానిక పోలీస్‌స్టేషన్‌లోని మహిళా సిబ్బందికి శాలువాతో సన్మా నించారు. కార్యక్రమంలో ఎస్ఐలు బాలక్రిష్ణ, తిరుమల రెడ్డి, బాజీబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

● అల్లూరు: స్థానిక రామకృష్ణ విద్యాసంస్థల మైదానంలో నాబార్డ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఆర్డీ సంస్థ డైరెక్టర్ బషీర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీఎంబీపీ శ్రీనివాస్, డ్వామా డీడీఎం బాబు, కో ఆపరేటివ్ బ్యాంకు జిల్లా జనరల్ మేనేజర్ లలిత, హౌసింగ్ ఈఈ మాధవరావు, ఎంపీడీఓ రజనీకాంత్, జిల్లా యానాది సమాఖ్య అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ పాల్గొన్నారు.

● లింగసముద్రం: మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మండల మహిళా సమాఖ్య ఏపీఎం సింహాద్రిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొదుపు మహిళలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు. అనంతరం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాలతి, సీసీ నా రాయణమ్మ, అకౌంటెంట్ అర్చనలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సీసీలు మాధవ, మాధవరావు పాల్గొన్నారు.

● వలేటివారిపాలెం: చుండిలో జరిగిన వేడుకలో సూపర్‌వైజర్ సునీత, కార్యకర్తలు రాజ్యలక్ష్మీ, జ్యోతి, రాధ, అరుణ, కోటేశ్వరి, సుశీల, రమణమ్మ పాల్గొన్నారు.

● కొండాపురం: స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన వేడుకలో ఏపీఎమ్ కాంతారావు పాల్గొని మహిళలకు లెమన్‌స్పూన్, మ్యూజికల్ చైర్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులఅందజేసి సీసీలను సన్మానించారు. కార్యక్రమంలో మండల సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

● ఉలవపాడు: బహుజన ఉపాధ్యాయ అసోసియేషన్ సభ్యులు స్థానిక అంబేడ్కర్ బొమ్మ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంచాయతీ పారిశుధ్య మహిళా కార్మికులను కానుకులతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో-2 రమణయ్య, కావలి ఎంఈవో బండి గోవిందయ్య, సర్పంచ్ నాగలక్ష్మీ పాల్గొన్నారు. అలాగే స్థానిక పంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ లీడర్ ఇందిరమహిళలకు సన్మానించారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ వైద్యురాలు ఐశ్వర్య, చాగొల్లు సర్పంచ్ లతా, పంచాయతీ ఈవో వీరయ్య, పాస్టర్ కుమార్ పాల్గొన్నారు.

● ఆత్మకూరు: స్థానిక పోలీస్ డివిజన్ కార్యాలయంలో డీఎస్పీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో మహిళల చేత కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. మహిళా పోలీసులను సత్కరించారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు, సంగం సీఐలు గంగాధర్, వేమారెడ్డి, ఎస్ఐలు జిలానీ, సాయిప్రసాద్, ఆర్టీసీ డిపో మేనేజర్ కరీమున్నీసా, పట్టణ వైద్యురాలు ఆస్మా, ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ కామేశ్వరి పాల్గొన్నారు.

● చేజర్ల: స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన వేడుకలో మహిళలకు పలురకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ డీవో విజయలలిత, ఏపీఎమ్ సృజన తహసీల్దారు మురళి, ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, రావిలక్ష్మీనరసారెడ్డి రెడ్డి వివోఏలు, మహిళలు పాల్గొన్నారు.

● ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

● ఉదయగిరి: స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య, యూటీఎఫ్ నాయకులు వాణి, సువార్తమ్మ, ఏడుకొండలు, దుర్గాప్రసాద్, సుబ్బారెడ్డి, ఫణిరాజ్, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రమీలాదేవి, ఆవాజ్ కమిటీ నాయకులు నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

● దుత్తలూరులో: మండల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో ఎస్ఐ ఆదిలక్ష్మిని సన్మానించారు. అలాగే పోలీస్‌స్టేషన్‌లో జరిగిన వేడుకలో టీడీపీ నాయకులు కాకర్ల మధు, చీదర్ల మల్లికార్జున, చిన్నపరెడ్డి, హరిగోపాల్, వెంగళరెడ్డి, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

● మహిళా పోలీసులకు సన్మానం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐ ఆదిలక్ష్మీ, మహిళా పోలీసులను సీఐ వెంకటరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి, శివకృష్ణారెడ్డి, రఘునాద్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కావలి రూరల్: మహిళలను శాలువాలతో సన్మానించిన సీఐ, ఎస్ఐలు



ఉలవపాడు: పారిశుధ్య మహిళా కార్మికులకు బహుమతులు అందజేస్తున్న సర్పంచి నాగలక్ష్మి



ఆత్మకూరులో కేక్ కట్ చేస్తున్న మహిళలు



చేజర్ల: వేడుకల్లో పాల్గొన్న అధికారులు, మహిళలు



ఉదయగిరి: మహిళా పోలీసులకు సన్మానం

న్యూస్ బాక్స్

కాశీవిశ్వేశ్వరురుడికి ప్రత్యేక పూజలు



కాశీవిశ్వేశ్వరస్వామికి పూజలు చేస్తున్న రాజరాజేశ్వరానందస్వామి

సంగం, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక తిరుమనకొండలో ఉన్న రాజరాజేశ్వరీదేవి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ఫాల్గుణ మాసం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శనివారం తెల్లవారుజామున పీఠాధిపతి రాజరాజేశ్వరానందస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కాశీవిశ్వేశ్వరస్వామికి క్షీర, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వాటర్ కూలర్ వితరణ

ఉదయగిరి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన జిల్లా ఆవాజ్ కమిటీ సీనియర్ నాయకుడు ఎస్ఎం బాషా వాటర్‌కూలర్ బహూకరించారు. తన తల్లిదండ్రులు షేక్ చినమదార్ సాహెబ్, రంతూబీల జ్ఞాపకార్థం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తన మిత్రుడు నాయబ్‌రసూల్ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయుడు షేక్ నాయబ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు బాషాను అభినందించారు.

ఉపాధి హామీ పనులపై విచారణ



ఉపాధి కూలీల జాబ్ కార్డు తనిఖీ చేస్తున్న సామాజిక తనిఖీ బృందం

సీతారామపురం, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను శనివారం సామాజిక తనిఖీ బృందం పరిశీలించింది. మండలంలోని 14 పంచాయతీల్లో 2023 మార్చి నుంచి 2024 ఏప్రిల్ వరకు ఉపాధి హామీ పథకం కింద 8 కోట్ల 35లక్షల 69 వేల రూపాయలతో చేపట్టిన పనులను పరిశీలించారు. పనులు చేసిన కూలీల వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే కాకర్ల



ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న జిల్లా సాధన సమితి సభ్యులు

ఉదయగిరి, మార్చి 8 (ఆంధ్ర జ్యోతి): అందరి సహకారంతో ని యోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అ భివృద్ధి చేయడమే తన ధ్యేయ మని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం ఉదయ గిరి జిల్లా సాధన సమితి నాయ కులు వింజమూరు క్యాంపు కార్యా లయంలో ఎమ్మెల్యే కాకర్లను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అసెంబ్లీలో ఉదయ గిరి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు గళాన్ని వినిపించడం శుభపరిణామమన్నారు. అనం తరం ఎమ్మెల్యేకు జిల్లా ఏర్పాటు అవశ్యకతను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు డాక్టర్ కె వేణుగోపాల్, డాక్టర్ మాశిలామణి, షేక్ దస్తగిరి అహ్మద్, షేక్ ఖాదర్‌బాషా, గాజులపల్లి రామిరెడ్డి, షేక్ రంతుజానీ, షేక్ హమీద్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దారు మురళి

చేజర్ల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొను గోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు బి మురళి సూచించారు. శనివారం మండలంలోని మాముడూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిలచారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం పుట్టికి రూ. 19720 చెల్లిస్తుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. తక్కువ ధరకు ధాన్యం అమ్మి నష్టపోవద్దని సూచించారు. కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

మెగా లోక్‌అదాలత్‌లో 4,220 కేసుల పరిష్కారం

కావలి టౌన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక సబ్ కోర్టు ఆవరణలోని జాతీయ మెగా లోక్ అదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా రికార్డు స్థాయిలో 4,220 కేసులు పరిష్కారం అయ్యాయి. కార్యక్రమంలో బెంచ్ యెంబర్లుగా న్యాయ వాదులు కెనడి, సాయి ప్రసాద్, మృధుల, బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ సురేంద్రరెడ్డి, కార్యదర్శి జయప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ సునీల్ బాబు, లోక్‌అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి న్యాయవాదులు మనోరమ, జగన్మోహన్, ప్రసాద్‌రెడ్డి, కలీం రోజ్‌దార్ పాల్గొన్నారు. కోర్టు ప్రాంగ ణంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో సీనియర్ సివిల్ జడ్జి శోభను మహిళా న్యాయవాదులు సత్కరించారు.

పొగాకు బ్యారన్ల దగ్ధం

● రూ.8 లక్షల ఆస్తినష్టం

వలేటివారిపాలెం, మార్చి 8: (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని చిన్నపాలెంలో శుక్రవారం అర్థరాత్రి 2గంటల సమయంలో రైతులు వలేటి తిరుపతయ్య, వలేటి అంజమ్మ, మాల్యాద్రికి చెందిన జాయింట్ బ్యారన్లు దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో రూ.8లక్షల ఆస్తినష్టం జరిగింది. ఒక్కొక్క బ్యారన్‌లో సుమారు 10క్వింటాళ్లకు పైగా పొగాకు ఉన్నట్లు తెలిపారు. కందుకూరు అగ్నిమాపక అధికారి వెంటేశ్వర్లు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారు.

మోటారు బైక్ బోల్తా : ఒకరికి గాయాలు

కావలి రూరల్, మార్చి8 (ఆంధ్రజ్యోతి):అన్నగారిపాలెం పంచాయతీ ముందరపొట్టెమ్మ గుడి సమీపంలో శనివారం రాత్రి మోటారు బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. బోగోలు మండలం కడపాలెంకు చెందిన కోడింగారి కుమార్ మోటారు బైక్‌పై మండలంలోని తుమ్మలపెంటకు బయలుదేరాడు. కుమార్ మద్యం సేవించి ఉండటమే ప్రమాదానికి కారణంగా మారింది. వెంటనే అతన్ని 108లో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

కేజీబీవీలో మంత్రి ఆకస్మిక తనిఖీ

వలేటివారిపాలెం, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): జమీన్‌ఉప్పలపాడు కేజీబీవీ హాస్టల్‌ను శనివారం ఉదయం 7గంటల సమయంలో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత ఆకస్మింగా తనిఖీ చేశారు. వసతి గృహ గదులు, మరుగుదొడ్లు పరిశీలించి అపరిశుభ్రతపై అసహనం వ్యక్తం చేశారు. వసతి, భోజన సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విద్యార్థినులతో కలిసి టిఫిన్ చేసి వెళ్లిపోయారు.

మాలకొండ మెట్ల మార్గం పనులు వేగవంతం చేయాలి

కందుకూరు, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కొండపైకి కాలినడక మెట్లు మార్గం పనులను వేగవంతం చేయాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గట్టమనేని హరిబాబు శనివారం ఓ ప్రకటనలో కోరారు.

నిరుపేద మహిళకు చేయూత

కందుకూరు, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): వాసవీ సేవాదళ్ ఆధ్వర్యంలో శనివారం నిరుపేద దివ్యాంగ మహిళకు మంచం, దిండ్లు, నూతన వస్త్రాలు అందజేశారు. కొత్త మాధవరావు, గుర్రం చిన అల్లూరయ్యల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు సేవాదళ్ ప్రతినిధులు రవ్వా శ్రీనివాసులు, చక్కా కేశవ తెలిపారు.

నేడు వైసీపీ కమిటీ సభ్యుల నియామకం

లింగసముద్రం, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు కమిటీ సభ్యుల నియామకం జరుగుతుందని పార్టీ మండలాధ్యక్షులు నోటి వెంకటేశ్వరరెడ్డి శనివారం చెప్పారు. సమావేశానికి మండలంలోని జడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ అనుబంధ సంస్థలోని వివిధ హోదాలోని నాయకులు, కార్యకర్తలు, హాజరు కావాలన్నారు.

●వలేటివారిపాలెం : వలేటివారిపాలెం వైసీపీ కార్యాలయంలోపార్టీ అద్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జీ బుర్రా మధుసూధన్ యాదవ్ ఆదేశాల మేరకు ఆదివారం వైసీపీ మండల కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ అనుమోల లక్ష్మీనరసింహం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ కార్యక్రమానికి మండలంలోని వైసీపీ ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అబిమానులు తప్పక హజరుకావాలని లక్ష్మీనరసింహం తెలియజేశారు.

రోడ్డుకిరువైపులా ముళ్లచెట్ల తొలగింపు



రోడ్డుకిరువైపులా ముళ్లచెట్లను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

ఉదయగిరి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాసాయిపేట గ్రామ సమీపంలోని మలుపు వద్ద రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లను శనివారం తొలగించారు. ఆప్రాంతంలో ప్రమా దాలు అధికంగా చోటుచేసుకొని పలువురు మృత్యువాతపడగా, మరి కొందరు క్షతగాత్రులయ్యారు. దీంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ రోడ్ల కిరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. దీంతో మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న, టీడీపీ నాయకుల పర్య వేక్షణలో ఎక్స్‌కవేటర్ సహాయంతో రోడ్డుకిరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొజ్జా నరసింహులు, నల్లిపోగు నరసింహ, తుమ్మల కిరణ్, శివకృష్ణ, గెట్టిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడులో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

ఉలవపాడు, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని సరయూస్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో శనివారం ఉచిత గర్భసంచి క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించినట్లు నిర్వాహకులు గైనకాలజిస్టు సుస్మిత, డాక్టర్ రాజేష్‌లు తెలిపారు. ఒంగోలు హెచ్‌సీజీ ఎంఎస్‌ఆర్ క్యాన్సర్ సెంటర్ వైద్య నిపుణురాలు అళ్ల దీప్తి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గైనిక్ సమస్యలున్న మహిళలకు పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి బుధవారం ఓపీ, ప్రతి ఆదివారం ఉచితంగా షుగర్ తదితర పరీక్షలు చేపతామన్నారు.

'ప్రకాశం'లో ఆర్డునో ప్రోగ్రామింగ్ వర్క్‌షాప్



సర్టిఫికెట్లను అందజేస్తున్న ఏపీఎస్ఎస్‌డీసీ ప్రతినిధులు, కళాశాల టెక్నికల్ డైరక్టర్ విజయ్‌శ్రీనివాస్

కందుకూరు, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో ఆర్డునో ప్రోగ్రామింగ్‌పై శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. శిక్షణలో పాల్గొన్న ఈసీఈ మూడో ఏడాది విద్యార్థినులతో ఎస్‌డీసీ శిక్షణకర్త ఉమామహేశ్వరరావు మాట్లాడారు. ఆర్డునో ప్రాథమిక పరిజ్ఞానంతో పాటు ప్రోటోటైప్ ప్రోగ్రామింగ్ గురించి వివరించి ప్రాక్టికల్ ప్రాజెక్టులు రూపొందించేందుకు మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ విజయ్‌శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సీహెచ్ రవికుమార్, ఈసీఈ విభాగాధిపతి డాక్టరు జీ. సురేష్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ నుంచి మన్నెమాల సుకుమార్‌రెడ్డి సస్పెన్షన్

కావలి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): కావలి మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డిని వైసీపీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు శనివారం కేంద్ర కార్యాలయం పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేశారు. వైసీపీ పాలనలో కావలిలో షాడో ఎమ్మెల్యేగా చక్రం తిప్పిన సుకుమార్ రెడ్డికి అప్పటి ఎమ్మెల్యేగా ఉండిన రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి మధ్య విభేదాలు తారా స్థాయికి చేరాయి. వైసీపీ ప్రభుత్వంలోనే ఆయన్ను ఒకసారి సస్పెండ్ చేయగా మరలా సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన సేవలు పార్టీకి అవసరమని గుర్తించి సస్పెన్షన్ ఎత్తి వేశారు. నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కలిసి సుకుమార్‌రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఆయనను సస్పెండ్ చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

చిక్కీలు.. చెత్తపాలు!

విద్యార్థులకు అందించాల్సిన వేరుశనగ చిక్కీలు చెత్త కుప్పలో పడేయడంతో కుక్కలు రోడ్డుపైకి తీసుకొచ్చిన సంఘటన శనివారం ఉదయగిరి మండలంలోని గుడినరవ గ్రామంలో చోటుచేసుకొంది. వివరాల మేరకు... ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు సోమ, బుధ, శుక్రవారాల్లో వేరుశనగ చిక్కీలు అందజేస్తారు. అయితే అవి ఏ పాఠశాలకు చెందినవో తెలియదు. విద్యార్థులకు ఇవ్వకుండా కాలంచెల్లడంతో వాటిని చెత్తపాలు చేశారు. వాటిని కుక్కలు గుడినరవ గ్రామ ప్రధాన రోడ్డు వద్ద గల ఓ ఇంటి సమీపంలో పడేశాయి. అందులో కాలంచెల్లిన సుమారు 50 చిక్కీల ప్యాకెట్లు ఉండడాన్ని గ్రామస్థులు గుర్తించారు. ఈ విషయమై ఎంఈవో షేక్ మస్తాన్‌వలిని వివరణ కోరగా... అవి ఎక్కడివో, ఎందుకు పడేశారో వివరాలు తెలుసుకుంటానన్నారు.



కుక్కలు ఇంటి ముందు పడేసిన వేరుశనగ చిక్కీలు

- ఉదయగిరి (ఆంధ్రజ్యోతి)

27న చలో విజయవాడ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : ఏపీఎస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దీనిని జయప్రదం చేయాలని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. నగరంలోని ప్రధాన బస్టాండులో ఉన్న సంఘం కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి కే గంగాధర్‌రావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ నగదు ఇప్పటి వరకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వీపీఎస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎంఆర్ రెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్లో నేడు 105 ప్రాంతాల్లో శంకుస్థాపనలు

● ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి

నెల్లూరురూరల్, మార్చి 8(ఆంధ్రజ్యోతి) : దేశ, రాష్ట్ర రాజకీయాల్లో ఎప్పుడూ జరగని విధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆదివారం ఒక్కరోజే 105 ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కొన్ని ప్రాంతాల్లో తాను, మరికొన్ని ప్రాంతాల్లో టీడీపీ నేత గిరిధర్‌రెడ్డి, ఇంకొన్ని ప్రాంతాల్లో ఇతర నాయకులు పాల్గొంటారని వెల్లడించారు. ఈ నెల 17లోపు మరో 198 ప్రాంతాల్లో శంకుస్థాపనలు జరుగుతాయని చెప్పారు. మొత్తంగా 303 ప్రాంతాల్లో రూ. 40 కోట్లతో అభివృద్ధి పనులు చేయనున్నామని, ఇవన్నీ 60 రోజుల్లో పూర్తి చేసి మే 20లోపు ప్రారంభోత్సవాలు చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, భానుశ్రీ, రాజా నాయుడు, షంషుద్దీన్, జలదంకి సుధాకర్ పాల్గొన్నారు. కాగా, 33వ డివిజన్ నేతాజీనగర్‌కు చెందిన గాలి మోష వారి మిత్రబృందాన్ని కండువా కప్పిన కోటంరెడ్డి టీడీపీలోకి ఆహ్వానించారు.

రైతులకు మద్దతు ధర : జేసీ



వరి కోయకుండానే టోకన్, ట్రక్‌షీట్లు జనరేట్ చేయడంపై అధికారులను ప్రశ్నిస్తున్న రైతులు

బుచ్చిరెడ్డిపాళెం, (ఆంధ్రజ్యోతి): రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా మద్దతు ధర ఇస్తామని, వారు మిల్లర్లు, దళారు లను ఆశ్రయించి మోసపోవద్దని జేసీ కే. కార్తీక్ తెలిపారు. శని వారం మండలంలోని వవ్వేరు, ఇస్కపాళెం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దారు ఏ. వెంక టేశ్వర్లు, ఎంపీడీవో శ్రీహరి, ఎంవీవో సురేంద్రరెడ్డి, బుచ్చి, వవ్వేరు బ్యాంకుల సీఈవోలు సురేష్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. కాగా వవ్వేరులో భూఆక్రమణలు, అక్రమ కట్టడాలపై స్థానికులు జేసీకి ఫిర్యాదు చేశారు. స్పందించిన జేసీ కబ్జాదారులపై కేసులు నమోదు చేసేందుకు చర్యలు చేపట్టాలని తహసీల్దారును ఆదేశించారు.

● సిబ్బంది చేతివాటం

వరి కోయక పోయినా ఓ రైతుకు చెందిన సుమారు 10నుంచి 20 ఎకరాలకు ట్రక్‌షీట్ ఇచ్చినవైనం శనివారం వెలుగు చూసింది. ఇస్కపాళెం కొనుగోలు కేంద్రాన్ని జేసీ పరిశీలించి, రైతుల సమస్యలు తెలుసుకుంటుండగా, శుక్రవారం ట్రక్‌షీట్ జనరేట్ చేస్తే శనివారం ఆ ఫొటో వచ్చిందని వీఏఏలు వివరించారు. ఒక రోజు ఆలస్యంగా ఫొటో రావడమేంటని జేసీ ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రం సిబ్బం ది శుక్రవారం ఎమ్మెల్యే కార్యక్రమానికి రావడంతో ఆలస్యమైందని వీఏఏ చెప్పారు. శనివారం ఆరైతు వచ్చాక ట్రక్ షీట్ వచ్చిందని తెలిపారు. అయితే ఇస్కపాళెంలో ఎవరూ వరి కోయలేదే అంటూ రైతులు ఆరా తీయడంతో అసలు నిజం వెలుగు చూసింది.

గాండ్ల తెలికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

● రాష్ట్ర అధ్యక్షుడు గ్రోసు సుబ్బారావు



నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని అఖిల గాండ్ల తెలికుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి అధిక నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గ్రోసు సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. శనివారం నగరంలోని దేవిశెట్టి స్వాములు కల్యాణ మండపంలో రాష్ట్ర సమావేశం, మహిళా దినోత్సవం జరిగాయి. రాష్ట్ర మహిళా సంఘానికి కన్వీనర్లుగా పాలెం రామసుబ్బులు (సత్యసాయిజిల్లా), గజవల్లీ నాగదివ్య (ఏలూరు), చలం కెల్లా ఉమాదేవి (కాకినాడ), ఉప్పు లక్ష్మీ(నెల్లూరు)లను ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నరవ అనంతం, కోశాధికారి నాగరాజు, గౌరవ ముఖ్య సలహాదారు గిద్దలూరు ప్రభాకర్, గౌరవాధ్యక్షుడు తిరుపతి, హరిగోపాల్, స్టీరింగ్ కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్య యాత్రల ప్రారంభం

నెల్లూరు (వైద్యం), మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : ప్రజా చైతన్య యాత్రలను సీపీఎం శనివారం ప్రారంభించింది. నెల్లూరులోని 53వ డివిజన్ వెంకటేశ్వర పురంలో ప్రారంభించిన ఈ యాత్రలో పార్టీ నేతలు ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని, చిన్నచిన్న సమస్యలు పరిష్కారంకాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీపీఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా చైతన్య యాత్రలు ఈ నెల 18వ తేదీ వరకు జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

● నలుగురికి తీవ్ర గాయాలు



క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఎక్కిస్తున్న పోలీసులు

మర్రిపాడు, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంద్రిక వద్ద నెల్లూరు - ముంబయి జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పల్లవోలు గ్రామానికి చెందిన గొర్ల సుజాత (46) అనే మహిళ మృతిచెందగా, డ్రైవర్ మహబూబ్ బాషా, అమ్మన్, అనూష, వెంగమ్మ తీవ్ర గాయాలకు గురయ్యారు. నెల్లూరు వైపు నుంచి వస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఎన్టీఆర్ విగ్రహం దిమ్మెను ఢీకొనడంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. సమాచారం అందుకున్న ఎస్ఐ శ్రీనివాసరావు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తీవ్ర గాయాలకు గురైన సుజాతను మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడపడంతో ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఆత్మకూరు ఆర్డీవో రాములు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

వెంకటాచలం, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సర్వేపల్లి సమీపంలో ఉన్న రైల్వేగేటు వద్ద కృష్ణపట్నం పోర్టు రోడ్డుపై శనివారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. నెల్లూరులోని పొదలకూరురోడ్డు పద్మావతి సెంటర్ ప్రాంతానికి చెందిన సుమన్, అశోక్‌లు కలిసి పంటపాళెంలోని ఓ ఆయిల్ కంపెనీలో పని ముగించుకొని మోటార్ బైక్‌పై నెల్లూరుకి వెళ్తున్నారు. రైల్వే గేటు వద్ద ఉన్న మలుపు వద్ద పోర్టు రోడ్డు దాటే క్రమంలో ఒక్కసారిగా లారీ దూసుకొచ్చింది. దీంతో బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సర్వేపల్లిలోని ఓ ప్రైవేటు క్లీనిక్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	92
లేయర్ లైవ్	90
స్కిన్ చికెన్	170
స్కిన్‌లెస్	190
లేయర్	153

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.8281
వెండి కిలో ధర	రూ. 99,500
వెండి ఒక గ్రాము	రూ.102.50



తెలుగు మహిళలను సత్కరిస్తున్న అజీజ్, కోటంరెడ్డి, ఇతర నేతలు

కష్టపడిన వారికి సముచిత స్థానం

● వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్

● టీడీపీ కార్యాలయంలో మహిళా దినోత్సవం

నెల్లూరు (వైద్యం), మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : 'కుటుంబ సభ్యులు ఎన్ని ఆంక్షలు పెట్టినా గత వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీడీపీకి చెందిన ఆడపడుచులు తమతో కలిసి ఎన్నో పోరాటాలు చేశారు. నాడు కష్టపడిన వారం దరికీ నేడు సముచిత స్థానం ఉంటుంది.' అని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ వెల్లడించారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళా నేతలను సన్మానించారు. అజీజ్ మాట్లాడుతూ పార్టీకి చెందిన ఆడపడుచులు ఎంతో కృషి చేసి వైసీపీ రాక్షస పాలనను అంతమొందించి మంచి పాలనను తీసుకు వచ్చారని అన్నారు. ఈ పోరాటంలో వారు పడ్డ కష్టాన్ని గుర్తుచేసుకుని అజీజ్ కన్నీళ్లు పెట్టుకున్నారు. కష్టపడ్డ ఆడపడుచులకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, టీడీపీ మహిళా నేతలు రేవతి, పులిమి శైలజారెడ్డి, బీవీ లక్ష్మి, గోడ పద్మ, శ్రీదేవి, మంగమ్మ, ప్రమీలమ్మ, వనజరెడ్డి, దివి సౌభాగ్యం, మంజుల, ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

అసభ్యకర మెసేజ్‌లు : ప్రిన్సిపాల్‌పై ఫిర్యాదు

రాపూరు, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : ఓ లెక్చరర్‌కు వాట్సాప్‌లో అసభ్యకర మెసేజ్‌లు పెట్టిన రాపూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట నాయక్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 5వ తేదీన లెక్చరర్ వాట్సాప్‌నకు ప్రిన్సిపల్ మెసేజ్ చేయగా లెక్చరర్ భర్త గమనించి, అడగడంతో ఆయన వాదనకు దిగారు. దీంతో ఎస్పీ కార్యాలయంలో బాధితురాలు ఫిర్యాదు చేయగా శనివారం రాత్రి రాపూరులో పోలీస్‌స్టేషనులో కేసు నమోదయ్యింది.

బ్లడ్‌వే

నెల్లూరులో జాతీయ రహదారి రక్తసిక్తమైంది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం మధ్యాహ్నంలోపు మూడు ప్రమాదాలు జరిగాయి. ఐదుగురు మృతి చెందగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఓ ప్రమాదంలో వెనుక నుంచి వస్తున్న కారు వేగంగా ఆటోను ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మరో ప్రమాదంలో తిరుమలకు వెళ్లి వస్తున్న కుటుంబంలో ఇద్దరు పిల్లలు దుర్మరణం చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి.

- నెల్లూరు(క్రైం), (ఆంధ్రజ్యోతి)



డివైడర్, లారీని ఢీకొని నుజ్జునుజ్జయిన కారు

● నెల్లూరులో హైవేపై మూడు ప్రమాదాలు

● ఐదుగురు మృతి... ఇద్దరి పరిస్థితి విషమం

● శుభకార్యానికి వెళ్లొస్తూ ఇద్దరు, తిరుమల వెళ్లొస్తూ మరో ఇద్దరు దుర్మరణం

జిల్లాలోని విడవలూరు మండలం మన్నదరావు పేటకు చెందిన పీ అయోధ్య రామయ్య (55) బంధువులకు ఇటీవల విడవలూరులో వివాహం జరిగింది. శుక్రవారం నగరంలోని కొత్తూరు అంబాపురంలో రిసెప్షన్ ఉండటంతో కామాక్షి నగర్‌కు చెందిన వీ శ్రీరాములు (74), అల్లూరు మండలం యర్రగుంటకు చెందిన ఏకొల్లు శ్రీనివాసులు, అతని కుమారుడు మధుసూదన్, నరసింహులు, రాజేశ్వరి, పద్మ, భవాని తదితర బంధువులతో కలిసి తన ఆటోలో అంబాపురానికి వెళ్లారు. శుక్రవారం రాత్రి రిసెప్షన్ అనంతరం అర్ధరాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. జాతీయ రహదారిపై వెళుతుండగా సుందరయ్య కాలనీ సమీపంలో మలుపు వద్ద విజయవాడ వైపు వెళుతున్న కారు వేగంగా ఆటోను ఢీకొంది. ఆటో పల్టీలు కొట్టుకుంటూ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో అయోధ్య రామయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన వారికి గాయాలు కావడంతో స్థానికులు 108 అంబులెన్స్‌లో వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న సౌత్‌ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ శనివారం శ్రీరాములు మృతిచెందారు. తీవ్రగాయాలైన మధు సూదన్, నరసింహులును చెన్నైలోని వైద్యశాలకు తరలించారు. శ్రీనివాసులు, పద్మ, రాజేశ్వరి, భవాని నెల్లూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను జీజీహెచ్ మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకున్నారు. శుభకార్యానికి వెళ్లి వస్తూ తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో విడవలూరు కన్నీటి పర్యంతమైంది.



శ్రీరాములు మృతదేహం



అయోధ్య రామయ్య

● కంటైనర్ లారీ ఢీకొని ఒకరు..

ముత్తుకూరు గిరిజన కాలనీకి చెందిన పాశెం కొండమ్మ, ఆమె కుమారుడు రవి కుమార్(40) బైక్‌పై శనివారం ఉదయం జాతీయ రహదారి మీద రాజుపాళెం వైపు నుంచి నెల్లూరు వస్తుండగా ప్రమాదం జరిగింది. ముందు వెళుతున్న కంటైనర్ లారీ డ్రైవర్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి రవికుమార్ బైక్‌తో ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తల్లి, కుమారుడు ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌లో జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ రవికుమార్ మృతి చెందారు. సమాచారం అందు కున్న సౌత్‌ట్రాఫిక్ పోలీసులు మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. తల్లి కొండమ్మ స్పృహ కోల్పోవడంతో వివరాలు తెలుసుకోవడం పోలీసులకు కష్టంగా మారింది. రవికుమార్ వద్ద ఉన్న ఫోన్‌ను అన్‌లాక్ చేయించి అందులోని నెంబర్లకు ఫోన్ చేయగా ముత్తుకూరు ప్రాంతానికి చెందిన వారుగా తెలిసింది. కుటుంబ సభ్యులు వస్తే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ప్రమాదానికి కారణమైన కంటైనర్‌ను స్వాధీనం చేసుకొని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.



ప్రమాదంలో మృతి చెందిన రవికుమార్

తోబుట్టువుల మృతి

తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన ఎం మల్లయ్య, నాగమణి దంపతులకు నిషిత(22), కార్తీక్(20) సంతానం. మల్లయ్య సూర్యాపేటలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తూ కుమార్తెను బీటెక్, కుమారుడిని డిప్లమో చదివిస్తున్నాడు. ఆ కుటుంబ మంతా ఈ నెల 6వ తేదీ తిరుమలకు వెళ్లారు. స్వామి దర్శనం అనంతరం శుక్రవారం అర్ధరాత్రి తిరుపతికి చేరుకున్నారు. బస్టాండ్ నుంచి రైల్వే స్టేషన్‌కు వెళుతుండగా ఓ కారు డ్రైవర్ వచ్చి విజయవాడకు వెళుతున్నాను.. రండి అని అడిగాడు. త్వరగా ఇంటికి వెళ్లొచ్చన్న ఉద్దేశంతో కుటుంబమంతా కారు ఎక్కారు. శనివారం తెల్లవారు జామున నెల్లూరు శివార్లలోని భగత్‌సింగ్ కాలనీ జంక్షన్ వద్దకు వచ్చేసరికి డ్రైవర్ నిద్రమత్తు లో డివైడర్‌ను ఢీకొట్టి చెన్నైవైపు వెళ్లే జాతీయ రహదారిలోకి వచ్చి గుర్తుతెలియని లారీని ఢీకొట్టాడు. ఈ ఘటనలో నిషిత, కార్తీక్ అక్కడికక్కడే మృతి చెందగా తల్లిదండ్రులు, కారు డ్రైవర్ శివరామకృష్ణకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వారిని 108 అంబులెన్స్‌లో వైద్యశాలకు తరలించారు. ట్రాఫిక్ పోలీసులు మృతదేహాలను జీజీహెచ్ మార్చురీకి తరలించారు. ఎస్ఐ బలరామిరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో మృతిచెందిన నిషిత, కార్తీక్

చెక్కనగిషీ కేంద్రం నిర్వాహకురాలు గౌసియా బేగంకు బెస్ట్ అఛీవ్‌మెంట్ అవార్డు



నారా భువనేశ్వరి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న గౌసియా బేగం

ఉదయగిరి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ఉదయగిరి పట్టణంలోని దిలావర్‌భాయ్ వీధిలో గల చెక్కనగిషీ కేంద్రం నిర్వాహకురాలు షేక్ గౌసియాబేగం హెరిటేజ్ ఎండీ నారా భువనేశ్వరి చేతుల మీదుగా బెస్ట్ అఛీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. శనివారం విజయవాడలోని ఎస్ కన్వెన్షన్ హాల్‌లో అలీప్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో పలు రంగాల్లో ప్రతిభ చాటిన మహిళలకు అవార్డులు అందజేశారు. అందులో భాగంగా ఉదయగిరి చెక్కనగిషీ కేంద్రం మాస్టర్ ఆర్టిజన్ షేక్ గౌసియాబేగం నారా భువనేశ్వరి, అలీప్ సంస్థ అధ్యక్షురాలు రమాదేవి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా పలువురు కళాకారులు, పట్టణ ప్రముఖులు ఆమెకు అభినందనలు తెలిపారు.

ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీగా మనుబోలు

ఢిల్లీ సదస్సులో పాల్గొన్న సర్పంచు, సెక్రటరీ ● గ్రామ కార్యదర్శి గరుడయ్యకు గుర్తింపు



ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న గ్రామ కార్యదర్శి, సర్పంచు (సర్కిల్‌లో)

మనుబోలు, మార్చి 8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన మనుబోలు కేంద్ర ప్రభుత్వం గుర్తించే ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీగా ఎంపి కైంది. దీంతో ఈనెల 4,5,6 తేదీల్లో ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన సదస్సులో మనుబోలు సర్పంచు కంచి పద్మమ్మ, గ్రామ కార్యదర్శి గరు డయ్య పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకో పంచా యతీని ఎంపిక చేయగా, ఆయా పంచాయతీల సర్పంచులు వెళ్లారు. అయితే కేవలం మనుబోలు కార్యదర్శి గరుడయ్యను మాత్రమే ఈ సదస్సుకు ఆహ్వానించారు. ఈ సదస్సులో ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ గురించి ఆయన ప్రతిభ కనబరిచారు. శనివారం ఉమెన్ ఫ్రెండ్లీ పంచా యతీ ఎంపికపై మనుబోలు సచివాలయం వద్ద శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణకు ఏపీ ఎస్ఐఆర్‌డీపీ పరిశీలకుడు బీ. వెంకటేశ్వర్లు, జడ్పీ డీటీఎం శివ హాజరై ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ అంటే ఎలా ఉండాలి, దాని ద్వారా వచ్చే పథకాలు, పంచాయతీలకు ఇచ్చే రాయితీల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఇంటర్ పరీక్షలకు 25,838 మంది హాజరు

నెల్లూరు(విద్య), మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ పరీక్షల్లో భాగంగా శనివారం జిల్లాలో జరిగిన ప్రథమ సంవత్సరం మేథమేటిక్స్-2బి, జువాలజీ-1, హిస్టరీ-1, ఒకేషనల్ థియరీ పరీక్షలకు 25,838 మంది హాజరయ్యారు. ఆర్ఐవో డాక్టర్ ఏ శ్రీనివాసులు 7 కేంద్రాలను, డీవీఈవో 4, డీఈసీ 3, ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ 21 కేంద్రాలను పరిశీలించాయి.

నెల్లూరు సిటీ

రూరల్, కోవూరు, సర్వేపల్లి



ర్యాలీలో ఎస్పీ కృష్ణకాంత్, డీఎస్పీలు, పోలీసు అధికారులు



జనసేన జిల్లా కార్యాలయంలో మహిళా నాయకులకు సత్కారం



పారిశుధ్య మహిళలకు సన్మానం

సంబరాలు.. సత్కారాలు

• ఘనంగా మహిళా దినోత్సవం • పోలీసుల ర్యాలీ • పార్టీల కార్యాలయాలు, సంఘాల్లో వేడుకలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, సంఘాలు, సంస్థల్లో వేడుకలు నిర్వహించారు. కేకులు కట్ చేసి అందరికీ పంచారు. పలువురు మహిళలను సత్కరించి సమాజంలో మహిళల పాత్రను, వారి ఔన్నత్యాన్ని వక్తలు కొనియాడారు.

- నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), (ఆంధ్రజ్యోతి)

● పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉమేష్‌చంద్ర సమావేశ మందిరం నుంచి కేవీఆర్ పెట్రోలు బంకు వరకు ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగి కష్టం వెలకట్టలేనిదని, ఇంట్లో, విధి నిర్వహ ణలోనూ సమర్థవంతంగా పని చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీసు స్టేషన్‌లో మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించినట్లు చెప్పారు. వ్యాసరచన, డిబేట్, పెయింటింగ్, చిత్రలేఖనం, ఓపెన్ హౌస్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళా చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు సీహెచ్ సౌజన్య, మునిరాజ, డీఎస్పీలు పీ సింధు ప్రియ, గట్టమనేని శ్రీనివాసరావు, శ్రీనివాస రావు, చంద్రమోహన్ అధికారులు పాల్గొన్నారు.

● జనసేన పార్టీ జిల్లా, నగర కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించి మహిళలను సత్కరించారు. జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్, గునుకుల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మాగుంటలేవుట్‌లోని పార్టీ నగర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, నాయకులు షేక్ ఆలియా, నలిశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఐసీడీఎస్ స్టాల్

నెల్లూరు రూరల్, (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో నెల్లూరు రూరల్ మండల ఐసీడీఎస్ అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్ అందరినీ ఆకట్టుకుంది. చిన్నారులకు 1000 రోజుల జాగ్రత్తలను వివరిస్తూ అన్ని రకాల విటమిన్లను ప్రదర్శించారు. చిరుధాన్యాలతో చేసిన ఆడపిల్ల బొమ్మ ఆకట్టుకుంది. సీడీపీవో లక్ష్మీదేవి, సూపర్‌వైజర్లు స్వరూప, నాగలక్ష్మీదేవి, సుకన్య, లక్ష్మీరాజ్యం పాల్గొన్నారు.

● ధనలక్ష్మీపురంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికురాలు, ఆరోగ్య సెక్రటరీ, అంగన్‌వాడీ టీచర్లను సన్మానించారు. సొసైటీ అధ్యక్షుడు విజయభాస్కర్, సభ్యులు పాల్గొన్నారు.

● నెల్లూరులోని ఎన్జీవో హోంలో నిర్వహించిన జిల్లా స్థాయి మహిళ దినోత్సవం ఆటల పోటీల్లో సౌత్‌మోపూరు పీహెచ్‌సీ ఉద్యోగులు ఎంఎల్ హెచ్‌పీ అదర్శా, రేవతి ప్రతిభ చాటి బహుమతులు గెలుచుకున్నారు.

కల్వ కుంట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

● తోటపల్లిగూడూరు, (ఆంధ్రజ్యోతి): స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర పాల్గొన్నారు. పలువురు మహిళలను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం విజయలక్ష్మి, టీడీపీ మండలాధ్యక్షుడు చెన్నారెడ్డి సురేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నిర్మలమ్మ, ఎంపీటీసీ రఘుబాబు, నాయకులు ముత్యాల శ్రీనివాసులు, జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

● విడవలూరు, (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం వావిళ్ల జడ్పీ ఉన్నత పాఠశాల్లో ఘనంగా నిర్వహించారు. జనసేన మండలాధ్యక్షుడు కే. శ్రీనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఆ వేడుకల్లో ఎస్ఐ నరేష్‌కుమార్‌యాదవ్ పాల్గొని టెన్త్ విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చెంచురామయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● బుచ్చిరెడ్డిపాళెం, (ఆంధ్రజ్యోతి): ఉత్తమ సేవలు అందించిన ఆర్పీలు షబ్నం, నయోమీలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందచేశారు. దీంతో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజామురళి, కౌన్సిలర్లు తదితరులు వారికి అభినందనలు తెలిపారు.

● ముత్తుకూరు, (ఆంధ్రజ్యోతి) : అదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్, అదానీ ఫౌండేషన్‌లు సంయుక్తంగా శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించాయి. పోర్టు సీఈవో జగదీష్‌పటేల్, ఆయన భార్య చాందిని పటేల్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేఎప్‌పీసీఎల్‌కు ప్యాకేజ్డ్ సుగంధ ద్రవ్యాల సరఫరా కోసం మహిళా గ్రూపు అధ్యక్షురాలు కుమార్‌కు రూ.5లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం. సరళ, ఫౌండేషన్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

● వెంకటాచలం, (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగురైతు నేత రావూరి రాధాకృష్ణమనాయుడు కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు మహిళలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కల్పన, సీఐ సుబ్బారావు, సీడీపీవో విజయలక్ష్మి, ఏపీఎం రుక్మిణి, చల్లా నాగార్జున్‌రెడ్డి, వల్లూరు రమేష్‌నాయుడు, ఈపూరు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● మనుబోలు, (ఆంధ్రజ్యోతి): మనుబోలు -1 సచివాలయ ఆవరణంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. టీడీపీ జిల్లా నాయకుడు పొన్నూరు రామకృష్ణయ్య, సర్పంచు కంచి పద్మమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు చిట్టమూరు అనితమ్మ, ఎంపీడీవో జలజాక్షిలు తదితరులు ఉద్యోగినులు, ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు.



టీపీ గూడూరు : మహిళలను సన్మానిస్తున్న టీడీపీ రాష్ట్ర నేత బొమ్మి సురేంద్ర



విడవలూరు : విద్యార్థులకు పరీక్ష అట్టలు అందజేస్తున్న ఎస్ఐ నరేష్‌కుమార్, శ్రీనాథ్



ముత్తుకూరు : మహిళా ప్రతినిధులతో పోర్టు సీఈవో జగదీష్ పటేల్



మనుబోలులో మహిళలను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు, అధికారులు

● ఆర్టీసీ ప్రధాన బస్టాండులోని ఆర్ఎం కార్యాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. విధుల్లో అత్యధిక ఎర్నింగ్స్ సాధించిన మహిళా కండక్టర్లకు, ప్రతిభ కనబరిచిన ఉద్యోగినులకు ఆర్ఎం మురళీబాబు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీవో ఏవీ రమణ, డిపో మేనేజర్లు కేవీ మురళీకృష్ణ, ఎం శివకేశవ యాదవ్, ఎం దివ్యకామాక్షి, సీహెచ్ వెంకట నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో రెండు రోజులు మహిళా ఉద్యోగులకు నిర్వహించిన పలు రకాల క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించి సత్కరించారు. ఎక్సైజ్ డీసీ శ్రీనివాసరావు, ఈఎస్ శ్రీనివాస నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

47వ డివిజన్‌లో...

నెల్లూరు (వైద్యం, ఆంధ్రజ్యోతి) : టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో 47వ డివి జన్‌లో మహిళా పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. కేట్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాత, డాక్టర్ గణేష్,

మహిళలు ఆర్థికంగా బలపడాలి : ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కోవూరు, మార్చి8 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా బలపడితేనే కుటుంబాలను నడిపించగలరని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మండలంలోని లేగుంటపాడులో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ పథకంలో భాగంగా కోవూరు నియోజకవర్గంలో 600 మందికి టైలరింగ్ నేర్పించి, వారికి కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో 4000మందికి టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఎంపీపీ తుమ్మలపెంట పార్వతి, తహసీల్దారు నిర్మలానందబాబు, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, టీడీపీ నాయకులు ఇంతా మల్లారెడ్డి, వెంకటరమణమ్మ, అమరావతి తదితరులు మాట్లాడారు. కాగా మండల పరిధిలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఇన్‌చార్జి డాక్టర్ కే విజయ మాట్లాడారు. ప్రిన్సిపాల్ కే సందీప్‌కుమార్ కేక్ కట్ చేశారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు. సీతాపోలయ్య భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఏపీ మహిళా సంఘం నాయకురాళ్ళు, జేవీవీ, యూటీఎఫ్, సీఐటీయ నాయకులు మాట్లాడారు.



కోవూరు : కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తదితరులు

పెద్ద సంఖ్యలో ఉగ్యోగినులు అయినా వేడుకలకు దూరం!

● కార్పొరేషన్‌లో కానరాని సంబరాలు

నెల్లూరు(సిటీ), (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలన్నింటిలో ఘనంగా నిర్వహిస్తే నెల్లూరు నగర పాలక సంస్థలో మాత్రం ఆ ఊసే లేకుండా పోయింది. మిగతా ప్రభుత్వ శాఖలతో పోల్చుకుంటే కార్పొరేషన్‌లో మహిళ ఉద్యోగులు, అధికారుల సంఖ్య ఎక్కువ. అయినా ఇక్కడ ఎలాంటి సంబరాలు నిర్వహించకపోవడం చర్చనీయాంశంగా మారింది. నగర మేయర్‌గా మహిళ ఉండికూడా వేడుకలు చేపట్టకపోవడం గమనార్హం.

విద్యా సంస్థలు, సంఘాల్లో వేడుకలు

నెల్లూరు(విద్య), మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : పలు విద్యా సంస్థలు, ఉపాధ్యాయ, క్రీడా సంఘాలు మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

● ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో టౌన్‌హాలులో జరిగిన కార్యక్రమానికి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ ప్రొఫెసర్ ఎస్ జాన్ సుష్మ హాజరయ్యారు. మహిళలు అన్నిరంగాల్లో, అంతరిక్షంలో, ఆకాశంలో సైతం తాము సగం అంటూ నిరూపిస్తూ ఎదుగుతున్నారన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు శైలజ మాట్లాడుతూ విద్యారంగంలో మహిళలు ఎనలేని సేవలందిస్తున్నారని కొనియాడారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, పలువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర నేత బాలత్రిపుర సుందరి, ఎస్వీఈఆర్టీ మాజీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ రాజేశ్వరి, ప్రైవేట్ విద్యాసంస్థల నాయకురాలు హిమశైలజ, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఏ సురేంద్రరెడ్డి, పిచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

● బీటీఏ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయినులను సత్కరించారు. సంఘం వ్యవస్థాపకుడు నూకలపాటి రమణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్, హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఏడీ సుబ్రహ్మణ్యం తదితరులు లు పాల్గొన్నారు.

● ఎస్‌టీయూ ఆధ్వర్యంలో వెంగళరావు నగర్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో వేడుకలు జరిగాయి. జిల్లా అధ్యక్షుడు వై అశోక్‌బాబు, ప్రధాన కార్యదర్శి కే నరసింహం, గౌరవాధ్యక్షుడు జీ రాజమనోహర్, జిల్లా కార్యదర్శి జీ మాధవి, డాక్టర్లు షరీనా, అపర్ణ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

● ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో వేడుకలు నిర్వహించారు. నగర డీఎస్పీ సింధుప్రియ, పలువురు మహిళలను సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు చింతల అమరేంద్రరెడ్డి, కార్యదర్శి పొన్నం రవిచంద్ర, సభ్యులు పాల్గొన్నారు.

● వీఆర్సీ క్రీడా మైదానంలో వాకర్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పలువురు మహిళలను సత్కరించి చీరలు బహూ కరించారు. క్లబ్ అధ్యక్షుడు బండారు సుబ్బారెడ్డి, కార్యదర్శి షేక్ రియాజ్ అహ్మద్, నేతాజీ సుబ్బారెడ్డి, నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

● గోమతినగర్ నారాయణ సీబీఎస్ఈ పాఠశాలలో ఆ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తూ ప్రతిభను చూపుతున్నారన్నారు. ఉపాధ్యాయినులను ఘనంగా సత్కరించారు. ఏజీఎం రవివర్మ, ఆర్ఐ ఆదిశేషయ్య, ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్, కోఆర్డినేటర్ స్రవంతి పాల్గొన్నారు.

● ఓవెల్ విద్యాసంస్థ ఆధ్వర్యంలో నగర డీఎస్పీ సింధుప్రియ, సోషల్‌వెల్ఫేర్ డీడీ శోభారాణి, విద్యాసంస్థల సీఈవో ప్రమీలావేణును సన్మానించారు. జీఎం మహదేవయ్య పాల్గొన్నారు.



వీఆర్సీ లాఫింగ్‌క్లబ్‌లో మహిళలకు సన్మానం



ఎస్‌టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులకు సత్కారం

అనంతరం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ బాలికల హాస్టల్‌లో టీడీపీ నేతలు సాని వెంకటరమణయ్య, శివుడు రాజాగౌడ్ సహకారంతో ఆటవస్తువులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గాలి రామకృష్ణారెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, సూరిశెట్టి నాగేశ్వరరావు, దండు చంద్రశేఖర్ రెడ్డి, రాయపాటి కిరణ్‌కుమార్, చింతల వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాల్గొన్నారు.

● సైదాపురం, (ఆంధ్రజ్యోతి): స్థానిక వెలుగు కార్యాల యంలో శనివారం అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిం చారు. క్రీడల్లో విజేతలకు ఏపీఎం చంద్రశేఖర్ బహుమతులు అందజేశారు. సీసీలను వీవోఏలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బ్యాంక్ లింకేజీ ఏపీఎం శైలజ తదితరులు పాల్గొన్నారు.

● నెల్లూరు(క్రైం) (ఆంధ్రజ్యోతి) : నగర డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సింధుప్రియ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నగర పరధిలోని పోలీసు స్టేషన్లలో ఉన్న మహిళా అధికారు లు, సిబ్బందిని సత్కరించారు. కాగా, మహిళా దినోత్సవం సందర్భంగా బీజేపీ నాయకుడు మిడతల రమేష్ డీఎస్పీకి న్యాయదేవత ప్రతిమను బహూకరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంలో గిట్టుబాటు ధర : జేసీ

విడవలూరు, మార్చి 8(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని జేసీ కే. కార్తీక్ తెలిపారు. విడవలూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ధాన్యం అమ్మకాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సహకారశాఖ అధికారి గురప్ప, తహసీల్దారు చంద్రశేఖర్, వ్యవసాయాధికారి కృష్ణయ్య, సీఈవో డీ. రవి, టీడీపీ నాయకులు పొన్నలూరు పురందర్‌రెడ్డి, మాతూరు శ్రీనివాసులురెడ్డి, సత్యవోలు సత్యంరెడ్డి, బెజవాడ గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

వెంకటాచలం, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గొలగమూడిలో శనివారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు, మద్దతు ధరపై రైతులకు అవగాహన కల్పించారు. తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి రాధాకృష్ణమనాయుడు, ఎంపీడీవో కల్పన, ఎంపీవో హరికరుణాకర్‌రెడ్డి, సర్వేపల్లి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ చల్లా నాగార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా శ్రీనివాసులు

వెంకటాచలం, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నిడిగుంటపాళేనికి చెందిన అనపురం శ్రీనివాసులును శనివారం బీజేపీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్వేపల్లి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి కాకుటూరు రవీంద్రరెడ్డి సమక్షంలో జరిగిన ఈ ఎన్నికకు జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి హాజరయ్యారు. శ్రీనివాసులుకు నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కుంచి శ్రీనివాసులు యాదవ్, నేతలు అల్లూరు ప్రసాద్‌నాయుడు, ఆరుముళ్ల మురళీ, మారంరెడ్డి రాధారెడ్డి, మాధవ్, నరేష్, భాను, కరీముల్లా, శ్రీనివాసులు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను కాపాడాలి : డీఎంహెచ్‌వో

నెల్లూరు (వైద్యం), మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : బేటీ బచావో ... బేటీ పడావో అన్న నినాదంతో ఆడపిల్లలను కాపాడాలని, వారిని బాగా చదివించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత పిలుపునిచ్చారు. నారాయణ ఆసుపత్రిలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఇందులో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు ముందున్నారని చెప్పారు. నారాయణ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల్లో 60 శాతం మంది మహిళా ఉద్యోగులే ఉన్నారని, ఇది గర్వించ దగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ సతీమణి ఇందిర, నారాయణ విద్యాసంస్థల కో ఆర్డినేటర్ డాక్టర్ బిజు రవీంద్రన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● నగరంలోని కిమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో మహిళా దినోత్స వం జరిగింది. వైద్యులు, సిబ్బంది కేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఇండోర్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమ తులు అందజేశారు. ఆసుపత్రి ఈడీ గిరినాయుడు, చీఫ్ ఆపరేటింగ్ అఫీసర్ డాక్టర్ సతీషకుమార్, కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీధర్, డీజీఎం శివమాల తదితరులు పాల్గొన్నారు.

● స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో నగరంలో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. స్త్రీలపై అత్యాచారాలను అరికట్టాలని, మహిళలపై హింసను ప్రేరేపించే విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలని ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం సండే మార్కెట్ సమావేశ మందిరంలో మహిళా సదస్సు నిర్వహించారు. స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి కొండమ్మ, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి సునీత, శరవణన్, హఫీజుద్దీన్ పాల్గొన్నారు.



ప్రగతి చారిటీస్‌లో దివ్యాంగ చిన్నారులతో కలిసి పుట్టినరోజు కేక్ కట్ చేస్తున్న డాక్టర్ మల్లికార్జున రావు

రత్నం హాస్పిటల్‌లో ఉమెన్స్ డే వేడుకలు

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని సండేమార్కెట్ దగ్గర గల రత్నం హాస్పిటల్‌లో ఆసుపత్రి అధినేత డాక్టర్ పిట్టి మల్లికార్జున జన్మదిన వేడుకలతోపాటు మహిళా దినోత్సవం నిర్వ హించారు. మహిళలు ఆత్మవిశ్వాసం, మనోవికాసంతో విజయాలు సాధిస్తారని చెప్పారు. ఆసుపత్రి మహిళా సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ప్రగతి చారిటీస్‌లో మానసిక వికలాంగుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

● కార్ జోన్ కార్యాలయంలో...

నగరంలోని కరెంటాఫీసు సెంటర్‌లోని కార్ జోన్ కార్యాలయంలో మహిళా దినోత్సవం జరిగింది. మహిళా ఉద్యోగులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. యజమానులు ఎన్ శాంతన్, కృష్ణ, దాదిప్రియ మహిళా ఉద్యోగులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



కార్‌జోన్‌లో కేక్ కట్ చేస్తున్న మహిళా సిబ్బంది



ఏపీజీఈఏ వేడుకల్లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఎంహెచ్‌వో

పొట్టేపాళెం కలుజుపై వంతెన నిర్మించండి : సీపీఎం

నెల్లూరు రూరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు - జొన్నవాడ రహదారిపై పొట్టేపాళెం వద్దనున్న కలుజు మీద వంతెన నిర్మించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని సౌత్‌మోపూరులో ప్రజా చైతన్యయాత్రను ప్రారంభించారు. పార్టీ మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్, జిల్లా నాయకుడు ఆలూరు తిరుపాలు, రమణ, భాస్కర్, నాగరా జు, ఆదిశేషయ్య, దయాకర్ పాల్గొన్నారు.

అపోలో వైద్యులు, సిబ్బంది వాక్‌థాన్

నెల్లూరు (వైద్యం), మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని అపోలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది శనివారం వాక్‌థాన్ కార్యక్రమం నిర్వహించారు. వీఆర్‌సీ నుంచి అపోలో ఆసుపత్రి వరకు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆసుపత్రి సీఈవో నవీన్ జెండా ఊపి ప్రారంభించారు. ఆసుపత్రి 10వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నవీన్ మాట్లాడుతూ ఈ పదేళ్లలో ఆసుపత్రి ఎన్నో విజయాలు సాధించి వైద్య రంగంలో ప్రత్యేకతను చాటుకుందని చెప్పారు. ఆసుపత్రి మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, యూనిట్ హెడ్ బాలరాజు, పెద్ద సంఖ్యలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



వాక్‌థాన్ నిర్వహిస్తున్న అపోలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నెల్లూరు (జడ్పీ), మార్చి 8(ఆంధ్రజ్యోతి): నగరంలోని హరనాథపురం సబ్‌స్టేషన్ పరిధిలో లైన్లకు మరమ్మతులు చేస్తున్నందున ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ శ్రీధర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హరనాథపురం, పినాకినీ అవెన్యూ, ఆకుతోట, సర్వేపల్లి కాలువకట్ట, చిల్డ్రన్‌పార్కు, అయోధ్యనగర్, మధురానగర్, అపోలో హాస్పిటల్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని తెలిపారు.


ఉపాధ్యాయినులకు పుట్టింటి సారె

నెల్లూరు రూరల్, మార్చి 8(ఆంధ్రజ్యోతి) : మహిళ దినోత్సవం సందర్భంగా బుజబుజ నెల్లూరు శేషు స్కూల్లో టీచర్లకు పుట్టింటి సారె పేరుతో చీర, స్వీట్లు అందించారు. కరస్పాండెంట్, టీడీపీ నేత బీ శేషు యాదవ్, హెచ్ఎం జశ్వంత్ పాల్గొన్నారు. ఆయమ్మలను సత్కరించారు.

● పొదలకూరురోడ్డులోని వియన్నా హోంలో వేడుకలు జరిగాయి. మహిళలకు క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. పలువురిని సత్కరించారు.

● ఏపీజీఈఏ జిల్లా శాఖ, మహిళా విభాగం ఆధ్వర్యంలో నగరంలోని ఏనుగు సుందరరామిరెడ్డి ఆడిటోరియంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. డీఎంహెచ్‌వో సుజాత, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ తులసీ పాల్గొన్నారు.





జిల్లాలో సుదీర్ఘకాలంగా పెండింగులో ఉన్న ప్రధాన సమస్యలపై కలెక్టర్ డాక్టర్ సంజామల వెంకటేశ్వర్ దృష్టి సారించారు. సంబంధిత అంశాలను లోతుగా పరిశీలించి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఏళ్ల తరబడి మొదలు కాకుండా, అర్ధంతరంగా ఆగిపోయిన ముఖ్యమైన పెండింగ్ పనులకు సంబంధించిన ఫైళ్లు వేగంగా కదులుతున్నాయి. ఇప్పటికే నాలుగైదు ముఖ్య సమస్యలు పరిష్కారం కాగా మరికొన్ని ఆ దిశగా ముందుకు వెళుతున్నాయి.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి



సమన్వయంతో వీడిన చిక్కుముడి

● ఏళ్లనాటి పెండింగ్ సమస్యలపై కలెక్టర్ దృష్టి ● వేగంగా కదులుతున్న ఫైళ్లు

ఏర్పేడు ఆర్వోబీ కదిలింది

తిరుపతి - వెంకటగిరి జాతీయ రహదారిలో ఏర్పేడు సమీపాన రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీ మంజూరై ఆరేళ్లవుతోంది. నిర్మాణానికి భూసేకరణ జరిపే క్రమంలో 1.27 ఎకరాల అటవీ భూమి సమస్యగా మారింది. ఆ భూమిని జాతీయ రహదారుల శాఖ పేరిట బదలాయించడానికి అటవీ శాఖ నుంచి అనుమతులు రాలేదు. దీంతో ఐదేళ్లుగా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు కాకుండా పెండింగులో ఉన్నాయి. కలెక్టర్ చొరవతో ఎట్టకేలకు గత నెల 25వ తేదీన అటవీ శాఖ నుంచి అనుమతులు వచ్చాయి. దీంతో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.


తిరుపతి-వెంకటగిరి జాతీయ రహదారిపై ఏర్పేడులో రైల్వే గేటు వద్ద పెండింగ్ పడిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం

రేణిగుంట రైల్వే బైపాస్ ఇక జోరు

రేణిగుంట రైల్వేస్టేషన్‌కు రైల్వే బైపాస్ 2018లో మంజూరైనా పనులు జరగలేదు. కేవలం 2 ఎకరాల భూమి సేకరించే విషయంలో సమస్య ఎదురైంది. కొత్త ట్రాక్ కోసం సేకరించాల్సిన రెండెకరాల భూమిలో ఎస్టీ, బీసీ సామాజికవర్గాలకు చెందిన 51 కుటుంబాలు నివాసముంటున్నాయి. అందులో షికారీలు కూడా ఉన్నారు. రైల్వే శాఖ పరిహారం మంజూరు చేసినా వారు ఇళ్లు ఖాళీ చేయలేదు. ఆరేళ్లు గడిచిపోయాయి. ఈ అంశాన్ని గత జనవరిలో నారావారిపల్లికి వచ్చిన సీఎం చంద్రబాబు దృష్టికి కలెక్టర్ తీసుకెళ్లారు. దీంతో షికారీలకు పరిహారం, అద్దెలకు సంబంధించి రూ.14 కోట్లు సీఎం విడుదల చేయించడంతో సమస్య పరిష్కారమైంది. బైపాస్ వల్ల రేణిగుంటలో ఆగాల్సిన అవసరం లేని రైళ్లు, గూడ్స్‌లు నేరుగా రాకపోకలు సాగించేందుకు వీలవుతుంది. రేణిగుంట స్టేషన్‌లో అనేక రైళ్లు క్రాసింగ్ పేరుతో ఆగిపోవాల్సిన అవసరం తగ్గుతుంది.



పెండింగ్‌లో ఉన్న రేణిగుంట రైల్వే బైపాస్ లైన్ పనులు



చంద్రగిరి మండలం పనబాకం వద్ద పూతలపట్టు-నాయుడుపేట ఆరు వరుసల జాతీయ రహదారిలో నిలిచిపోయిన ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు

కొలిక్కి వచ్చిన పనపాకం ఫ్లైఓవర్

పూతలపట్టు-నాయుడుపేట ఆరు వరుసల జాతీయ రహదారిలో చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ రమణప్పగారిపల్లి వద్ద ఫ్లై ఓవర్ నిర్మించాల్సి ఉంది. రైతులు పరిహారం పెంచాలని కోరుతూ భూములు అప్పగించలేదు. దీంతో ఫ్లై ఓవర్ నిర్మాణం అర్ధంతరంగా ఆగిపోయింది. సుమారు 700 మీటర్ల మేరకు పనులు పెండింగులో పడ్డాయి. ఐదేళ్లుగా సమస్య పరిష్కారం కాలేదు. ఫ్లై ఓవర్ నిర్మాణం అసంపూర్తిగా ఉందని తెలియక వాహనాలు వేగంగా వచ్చి ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇప్పటి దాకా 20 మంది దాకా ప్రమాదాల్లో చనిపోయారు. కలెక్టర్ రమణప్పగారిపల్లి రైతులతో మాట్లాడి వ్యవసాయ భూములు కన్వర్షన్ చేయించడం ద్వారా ఎక్కువ పరిహారం ఇప్పిస్తామంటూ ఒప్పించారు. దీంతో నిర్మాణం కొలిక్కి వచ్చింది. త్వరలో పనులు మొదలు కానున్నాయి.

సీబీఐసీ భూసేకరణకు పచ్చజెండా

చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కోసం చిల్లకూరు మండలం తమ్మినపట్నం, కోట మండలం కొత్తపట్నం గ్రామాల్లో 985 ఎకరాల ప్రభుత్వ అనాధీన భూములను ప్రభుత్వం కేటాయించింది. ఈ భూముల్లో తాము పంటలు సాగు చేసుకుంటున్నందున తమకు పరిహారం ఇవ్వాలని 600 మంది రైతులు కోరుతున్నారు. పనులు అడ్డుకుంటున్నారు. దీంతో 2016 నుంచి భూముల సేకరణ పెండింగులో పడింది. కలెక్టర్ వెంకటేశ్వర్ చొరవ తీసుకుని ఎకరాకు రూ.8 లక్షల చొప్పున పరిహారం ఇప్పించేలా కృషి చేశారు. దీంతో ఆ భూముల్లో ఇండస్ట్రియల్ కారిడార్ కింద రూ.1,400 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి.

చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కోసం కోట మండలం కొత్తపట్నం వద్ద ఇటీవల సేకరించిన భూములు




తూకివాకం ఓవర్ బ్రిడ్జికి మోక్షం

రేణిగుంట మండలం తూకివాకం వద్ద పూతలపట్టు-నాయుడుపేట ఆరు వరుసల జాతీయ రహదారిపై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పన్నెండేళ్లుగా సాగుతోంది. ఇరువైపులా విస్తరణ పనులైతే జరిగిపోయాయి కానీ ఓవర్ బ్రిడ్జి మాత్రం కట్టలేదు. దీంతో అక్కడ ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్‌లు సంభవిస్తున్నాయి. తిరుపతి మీదుగా చెన్నై, బెంగళూరు, విజయవాడ, కడప తదితర ప్రాంతాలకు వెళ్లడానికి ఈ మార్గం కీలకం. ఎందుకు ఆగిపోయిందని కలెక్టర్ ఆరా తీస్తే.. ఆరు గంటల పాటు రైళ్ల రాకపోకలు ఆపితేనే బ్రిడ్జి నిర్మాణం సాధ్యం అని తెలిసింది. జాతీయ రహదారుల ఇంజనీరింగ్, రైల్వే అధికారుల నడుమ సమన్వయం, సహకారం లేకపోవడంతో ఇంత చిన్న సమస్య పన్నెండేళ్లుగా పెండింగ్‌లో ఉండిపోయింది. కలెక్టర్ చొరవ తీసుకుని సమన్వయం కుదిర్చారు. దీంతో పనులు వేగంగా జరుగుతున్నాయి. నెలలో పూర్తి కానున్నాయి.

శెట్టిపల్లి భూములకు త్వరలో పరిష్కారం

తిరుపతి అర్బన్ మండలంలోని శెట్టిపల్లి రెవెన్యూ గ్రామం ఇప్పటి వరకూ రెవెన్యూ పరంగా సెటిల్‌మెంట్ కాలేదు. బ్రిటీష్ పాలన నుంచి కూడా ఇక్కడి భూములు సర్వేకి గానీ, రికార్డుల్లో నమోదుకు గానీ నోచుకోలేదు. దీంతో ఇక్కడ భూములు సాగుచేసుకుంటున్న రైతులకు గానీ, స్థలాల యజమానులకు గానీ, భవనాల యజమానులకు గానీ వాటిపై ఎలాంటి హక్కులూ లేకుండాపోయాయి. 50 ఏళ్లుగా ఈ సమస్యకు పరిష్కారం కోసం జరిగిన ప్రయత్నాలు ఫలించలేదు. తాజాగా దీనిపై దృష్టి పెట్టిన కలెక్టర్ రైతులు, స్థలాల యజమానులతో సమావేశాలు నిర్వహించి, ఎట్టకేలకు పరిష్కార దిశగా ప్రతిపాదనలు రూపొందించారు. వాటిని ప్రభుత్వ ఆమోదం కోసం పంపించారు. నాలుగు వారాల్లో శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.



సీసీ రోడ్డులోని పగుళ్లకు వేసిన తారు

తిరుమల ఘాట్ రోడ్ల మరమ్మతుపై మల్లగుల్లాలు

● త్వరలో నివేదిక సమర్పించనున్న ఐఐటీ నిపుణులు

తిరుమల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): తిరుమల ఘాట్ రోడ్ల మరమ్మతులపై టీటీడీ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. వాహనాల రద్దీ కారణంగా మరమ్మతులకు పూనుకోవడం ఇబ్బందిగా మారుతోందని చెబుతున్నారు. కొత్త సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తే రాకపోకలకు రెండవ ఘాట్ రోడ్డుపై ఆధారపడాలి. దీనివల్ల చాలా ఇబ్బంది కలుగుతుందని భావించి ఆరేడేళ్లుగా చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. ఈ క్రమంలో టీటీడీ అధికారులు ఇటీవల ఐఐటీ నిపుణుల బృందాన్ని సంప్రదించారు. కొన్ని రోజుల క్రితం నిపుణులు ఘాట్ రోడ్లను పరిశీలించారు. వారిచ్చే నివేదికను బట్టి తదుపరి చర్యలు చేపట్టనున్నారు.

రోడ్లలో భారీగా పగుళ్లు..

1940లో ఆనాటి మహంతులు మొదటి ఘాట్ రోడ్డు నిర్మించారు. మూడేళ్లలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రముఖ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఈ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. 1974లో రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణం జరిగే వరకు మొదటి ఘాట్ రోడ్డులోనే రాకపోకలు జరిగేవి. దీనికి అనుగుణంగానే అప్పటి అధికారులు 55 మలుపులతో నిర్మించారు. కాలానుగుణంగా మట్టిరోడ్డు సీసీ రోడ్డుగా, తారు రోడ్డుగా మారుతూ వచ్చింది. మలుపుల్లో సీసీ రోడ్డు, సాఫీగా ఉన్న చోట తారు రోడ్డు ఉంది. అయితే మలుపుల్లోని సీసీ రోడ్డు పగుళ్లు ఇబ్బందికరంగా మారాయి. చాలాచోట్ల పగుళ్లతో పాటు గుంతలు కూడా ఏర్పడ్డాయి. కొన్నిచోట్ల వాహనాలు వెళుతుంటే శబ్దాలు కూడా వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రయాణం సాఫీగా సాగడంలేదు. టీటీడీ అడపాదడపా పగుళ్లకు తారుపూసి సరిపెడుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదు.

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



మహిళలకు చెక్కులు అందజేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నరసింహయాదవ్, కమిషనర్ మౌర్యా తదితరులు



అవకాశాలు అందిపుచ్చుకుంటే... ఆకాశమే మీ హద్దు!

మహిళలకు అన్ని విధాలుగా ప్రభుత్వ ప్రోత్సాహం

అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ప్రముఖుల పిలుపు

తిరుపతి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక పురోగతి సాధించేలా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని, సద్వినియోగం చేసుకుంటే ఆకాశమే హద్దుగా ఎదగవచ్చని అధికార, అనధికార ప్రముఖులు ఆకాంక్షించారు. శనివారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్య ఇతర అధికార ప్రముఖులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తూ కుటుంబ అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. డ్వాక్రా సంఘాలు అతిపెద్ద నెట్‌వర్క్‌గా రూపుదిద్దుకొని ప్రపంచ దేశాలు అవలంబించేలా చేసినందుకు గర్వకారణంగా ఉందన్నారు. విద్య, ఉద్యోగాల్లో మహిళలు ఎక్కువగా రాణిస్తుండడం శుభపరిణామమన్నారు. మహ్మద్ ప్రవక్తతో 13ఏళ్ల పాటు యుద్ధం చేసిన రాజ్‌పుత్ వంశానికి చెందిన 'నయిని' వీర గాథను వివరించారు. అలాగే ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన పుత్తూరు మహిళ చంద్రకళ కథనాన్ని ప్రస్తావించారు. దారుశిల్ప కళను ఆమె బతుకుదారిగా మలుచుకున్న వైనం స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, ఆర్థికంగా ఎదుగుతుండడం సంతోషం కలిగిస్తోందన్నారు.వారికి అన్ని రంగాల్లో పురుషులతో సమాన హక్కులు కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. కమిషనర్ మౌర్య మాట్లాడుతూ మహిళలు ఒకరికొకరు సహకరించుకుంటూ ఎదగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్‌లు మాట్లాడుతూ దివంగత సీఎం ఎన్టీఆర్ తొలిసారిగా మహిళా రిజర్వేషన్లు కల్పించి వారి ఎదుగుదలను ప్రోత్సహించారన్నారు. ఆస్తిలోనూ సమాన హక్కు వచ్చేలా చర్యలు తీసుకున్నారన్నారు. మహిళల కోసం తిరుపతిలో మహిళా విశ్వవిద్యాలయం నెలకొల్పారని అన్నారు. కార్పొరేషన్ డిప్యూటీ మేయర్లు ఆర్సీ మునికృష్ణ, ముద్రగడ నారాయణలు మాట్లాడారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు, పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన, స్వయం సహాయక మహిళలకు అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. డీఆర్డీఏ నుంచి ఉన్నతి, బ్యాంకు లింకేజీ, పీఎంఏజేఏవై చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి, ఏఎస్పీ రవిమనోహరాచారి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి లోకనాథం, మహిళా సంఘాలు, సీడీపీవోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 8,201 కేసుల పరిష్కారం

తిరుపతి(నేరవిభాగం), మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో ఉన్న కోర్టుల్లో శనివారం జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమాల్లో 8,201 కేసులు పరిష్కారమయ్యాయి. చిత్తూరులో 2905 కేసులు, తిరుపతిలో 2251, పుత్తూరులో 807, పలమనేరులో 428, శ్రీకాళహస్తిలో 285, కుప్పంలో 269, సత్యవేడులో 230, పుంగనూరులో 224, నగరిలో 184, మదనపల్లెలో 163, తంబళ్లపల్లెలో 150, వాయల్పాడులో 134, పీలేరులో 89, పాకాలలో 82 కేసులు పరిష్కారమయ్యాయి. తిరుపతిలో రూ.5.38 కోట్లు విలువ చేసే కేసులు పరిష్కరించినట్లు మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి గురునాథ్ చెప్పారు. వీటితో పాటు వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న మరో 363 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. 1,880 పెనాల్టీ కేసులు సైతం పరిష్కారమయ్యాయని చెప్పారు. కాగా, విడాకుల కోసం కోర్టుకెక్కిన ఒక జంట పుత్తూరు లోక్ అదాలత్‌లో తిరిగి ఒక్కటయ్యారు. విడాకులు కోరుతూ కోర్టుకెక్కిన నారాయణవనానికి చెందిన గురుచరణ్, పుత్తూరు ఎన్జీవో కాలనీకి చెందిన పద్మప్రియ దంపతులు సీనియర్ సివిల్ జడ్జి ఎస్.సి.రాఘవేంద్ర మంచిమాటలతో మనసు మార్చుకున్నారు. శనివారం ఆయన సమక్షంలోనే పూలదండలు మార్చుకుని కలసి ఇంటికి వెళ్లడం విశేషం.



కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తి గురునాథ్

జనసేన నేత కిరణ్‌రాయల్‌పై కేసు కొట్టివేత

- లోక్ అదాలత్‌లో రాజీపడ్డ లక్ష్మి -

తిరుపతి(నేరవిభాగం), మార్చి 8(ఆంధ్రజ్యోతి): జనసేన నేత కిరణ్‌రాయల్‌పై ఇటీవల నమోదైన కేసును లోక్ అదాలత్‌లో కొట్టి వేస్తూ తీర్పు చెప్పారు. తన వద్ద డబ్బులు తీసుకుని మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని ఆరోపిస్తూ తిరుపతికే చెందిన లక్ష్మిరెడ్డి అనే మహిళ ఎస్వీ యూనివర్సిటీ పోలీసుస్టేషన్‌లో కిరణ్‌రాయల్‌పై ఫిర్యాదు చేయడంతో ఈ కేసు నమోదయ్యింది. ఈ కేసుకు సంబంధించిన కొన్ని వీడియోలను సైతం ఆమె రిలీజ్ చేయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. కిరణ్‌ను జనసేన వ్యవహారాలకు దూరంగా ఉండాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ క్రమంలో శనివారం తిరుపతిలో జరిగిన లోక్ అదాలత్‌కు వారు హాజరయ్యారు. ఇద్దరినీ న్యాయమూర్తి విచారించాక రాజీపోవడంతో కిరణ్‌పై నమోదైన కేసును కొట్టి వేస్తూ తీర్పు చెప్పారు.

శ్రీసిటీలో మహిళా దినోత్సవం

● పాల్గొన్న షార్ శాస్త్రవేత్తలు

శ్రీసిటీ, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): శ్రీసిటీలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. షార్ మహిళా శాస్త్రవేత్తలు, శ్రీసిటీ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో నిర్వహించిన ఈ వేడుకలను మమతా సన్నారెడ్డి, తిరుపతి ఏఎస్పీ విమలా కుమారి, షార్ సీనియర్ సైంటిస్ట్ లత ప్రారంభించారు. అతిథులకు శ్రీసిటీ సీఎస్ఆర్ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి స్వాగతం పలికి, శ్రీసిటీ విజయంలో మహిళా ఉద్యోగుల పాత్ర గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చర్చల్లో పలువురు మహిళా ఉద్యోగులు వారి అనుభవాలను పంచుకున్నారు.



పెప్సికో పరిశ్రమ వద్ద షార్ శాస్త్రవేత్తల బృందంతో నిరీషా సన్నారెడ్డి

వెటర్నరీ విద్యార్థినుల వినూత్న నిరసన

తిరుపతి రూరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): వైద్య విద్యార్థులతో సమానంగా స్టైఫండ్ పెంచాలని ఎస్వీ వెటర్నరీ కళాశాల విద్యార్థులు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ఈ క్రమంలో మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం వర్సిటీ ప్రధానగేటు ఎదురుగా విద్యార్థినులంతా నల్లదుస్తులు ధరించి, నోటికి నల్లమాస్కులు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.హ్యాపీ వుమెన్స్ డే తరకు లేదంటూ చేతులకు నల్లరంగు పూసుకుని తెలుపురంగు ఆంగ్ల అక్షరాలలో సేవ్ వెట్స్ అంటూ ప్రదర్శన ఇచ్చారు. సమానత్వం, న్యాయం, గౌరవం లభించేవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు.



నల్ల దుస్తులు ధరించి నోటికి నల్ల మాస్క్‌తో నిరసన వ్యక్తం చేస్తున్న వెటర్నరీ విద్యార్థినులు

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (ఆదివారం) : 6.25
సహరి (సోమవారం) : 5.05

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

ఉత్తమ కండక్టర్‌గా రత్న



ఆర్టీసీ అధికారి ప్రశాంతి నుంచి అవార్డు అందుకుంటున్న కండక్టర్ రత్న

సూళ్లూరుపేట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న సంగన రత్న జిల్లా స్థాయిలో ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఆర్టీసీ ఉద్యోగులకు జిల్లా స్థాయిలో పురస్కారాలు అందించారు. శనివారం తిరుపతిలోని అలిపిరి డిపోలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారి ప్రశాంతి చేతుల మీదుగా రత్న అవార్డు అందుకున్నారు.

ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం: కురుగొండ్ల

డక్కిలి, మార్చి 8(ఆంధ్రజ్యోతి): డక్కిలి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభించింది. పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు వినతిపత్రాలు సమర్పించారు. ఎక్కువగా పింఛన్లు, రేషన్ కార్డులు, భూ సమస్యలపై అర్జీలు అందించారు. ఒక దశలో జనం ఒక్కసారిగా దూసుకురావడంతో వారిని అదుపు చేయలేక పోలీసులు ఇబ్బందులు పడ్డారు. ఎంత రాత్రయినా ప్రతి ఒక్కరితో మాట్లాడి సమస్య తెలుసుకుంటానని ఎమ్మెల్యే చెప్పడంతో ప్రజలు క్యూ పద్ధతి పాటించి వినతులు అందజేశారు. అనంతరం ఎన్టీఆర్ పక్కాగృహాల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోను రాజశేఖర్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో గుణశేఖరరెడ్డి, ఎస్ఐ శివశంకర్, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న రాణి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రియాంక, మండల సర్వేయర్ రాజగోపాల్, నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు కిషోర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే టీడీపీ ధ్యేయం

గూడూరు, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే టీడీపీ ధ్యేయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని అందజేసేందుకు ఆహర్నిశలు కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, శివకుమార్, వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యపై డీఎస్పీ విచారణ

కోట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): కోట మండలం గూడలి అరుంధతీయ వాడకు చెందిన వివాహిత గంగిపాక ఫాతిమా(18) ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అల్లుడు, అతని తల్లి వేధింపుల కారణంగానే తమ కుమార్తె ఆత్మహత్య చేసుకుందని ఫాతిమా తల్లిదండ్రులు పుల్లయ్య, అరుణ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో ఫాతిమా భర్త మనోహర్, అతని తల్లిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ క్రమంలో గూడూరు డీఎస్పీ గీతాకుమారి గూడలిలో ఫాతిమా ఉరి వేసుకున్న స్థలాన్ని పరిశీలించారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

గూడూరు అర్బన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): చిల్లకూరు మండలం తిక్కవరం గ్రామంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను అదే గ్రామానికి చెందిన కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పనబాక కోటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిక్కవరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకుని వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో దయాకర్, ఆరికట్ల బాలకృష్ణ మనాయుడు, శ్రీనివాసులు, నిరంజన్, శివ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళా సాధికారత



మహిళా దినోత్సవ కార్యక్రమంలో తెలుగు మహిళలు

గూడూరు, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): టీడీపీతోనే మహిళా సాధికారత సాధ్యమని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లీలా వతి, భారతి, శ్రీదేవి, కల్పన, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫాగింగ్ మెషిన్ల ప్రారంభం

నాయుడుపేట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): దోమల నివారణకు ఆధునిక ర్యాపిడ్ ఫాగింగ్ యంత్రాలను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రారంభించారు. అలాగే స్వర్ణముఖి నది ఒడ్డున మున్సిపల్ వాహనాలను శుభ్రపరిచేందుకు సర్వీసు పాయింట్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ రఫీ, కమిషనర్ ఫజులుల్లా, ఏఎంసీ మాజీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, నెలవల రాజేష్, పార్థసారథి, కట్టా రమణారెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని కల్లిపేడువాసి మృతి

నాయుడుపేట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట మండలం విన్నమాల సమీపాన శనివారం రైలు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందినట్లు సూళ్లూరుపేట రైల్వే హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు గుర్తించారు. మృతుడు కల్లిపేడుకు చెందిన కాపులూరు మణి(48)గా గుర్తించారు. మృతుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ఆస్పత్రికి తరలించారు.

3 నుంచి గంధోత్సవం

నాయుడుపేట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేటలోని హజరత్ అమీషా వల్లీ గంధోత్సవాన్ని ఏప్రిల్ 3,4,5 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి భవనంలో దర్గా కమిటీ, వక్ఫ్ బోర్డు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యుల సమావేశం మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ, ఏఎంసీ మాజీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయుడుపేటలో ఎన్నో దశాబ్దాలుగా జరుగుతున్న గంధోత్సవం అనివార్య కారణాల వల్ల ఆగిపోవడం బాధాకరమన్నారు. ఈ ఏడాది అందరి సహకారంతో గంధోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. గంధోమహోత్సవ కమిటీ అధ్యక్షుడుగా నెలవల సుబ్రహ్మణ్యం వ్యవహరిస్తారన్నారు. సమావేశంలో సహకార సంఘ మాజీ అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణయ్య, న్యాయవాది పసల గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అపాచీ పరిశ్రమలో భద్రతా వారోత్సవాలు

తడ, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): అపాచీ పరిశ్రమలో జాతీయ భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. హెల్మెట్ వాడకం, రోడ్డు భద్రతపై కార్మికులకు అవగాహన కల్పించారు. అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులతో భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి





గూడూరులో మహిళను సన్మానిస్తున్న డీఎస్పీ గీతాకుమారి - నాయుడుపేటలో ఎమ్మెల్యే విజయశ్రీ దంపతులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, కమిషనర్ ఫజులుల్లా తదితరులు

గూడూరు, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డీఎస్పీ గీతాకుమారి అన్నారు. శనివారం గూడూరులోని బ్రహ్మణ సేవాసంఘ సమాఖ్య కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఎస్పీ మాట్లాడుతూ సృష్టికి మూలమైన మహిళలను గౌరవించడం మన సంప్రదాయమన్నారు. కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళలే కీలకమన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లితే ఏ రంగంలోనైనా రాణించగలరన్నారు. అనంతరం పలువురు మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో ఆనిమెళ్ల శివకుమార్, శ్రీనివాసరావు, లలిత, నరసింహరావు, రామ్మూర్తి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక షాదీ మంజిల్‌లో పట్టణ మెప్మా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీఎస్పీ గీతాకుమారి హాజరయ్యారు. కార్యక్రమంలో పెంచలయ్య, చందన, లత, ఉష, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట: మహిళలకు ఎక్కడ సముచిత స్థానం ప్రాధాన్యం ఉంటుందో అక్కడే పురోగతి ఉంటుందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. నాయుడుపేట అంబేడ్కర్ భవనంలో మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే విజయశ్రీ, మున్సిపల్ చైర్ పర్సన కటకం దీపికను సన్మానించారు. అలాగే మెప్మాలో ప్రతిభ కనబరిచిన మహిళలతో పాటు వివిధ రంగాల్లో రాణించిన మహిళలను సన్మానించారు.

మహిళలు స్వశక్తితో ఉన్నతంగా ఎదగాలి: కురుగొండ్ల



మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దొంతు శారదను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, మార్చి 8(ఆంధ్రజ్యోతి): మహిళలు స్వశక్తితో ఉన్నతంగా ఎదగాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. పట్టణంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో సీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని చెప్పారు. రాజకీయాలతో పాటు ఉద్యోగ, వ్యాపార రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారత కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. అంతకుముందు మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఎంపీపీ తనూజారెడ్డి, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే సన్మానించారు. మెప్మా ద్వారా పొదుపు మహిళలకు మంజూరైన రూ.44కోట్ల రుణాలకు సంబంధించి చెక్‌ను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో సీఐ రమణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బీరం రాజేశ్వరరావు, నాయకులు సత్యనారాయణ, చంద్రమౌళి రెడ్డి, కోటేశ్వరరెడ్డి, కేవీకే ప్రసాద్ నాయుడు, కౌన్సిలర్లు పోట్టేళ్ల శిరీషా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం





గూడూరులో న్యాయవాది వెంకటేశ్వరరావుకు సర్టిఫికెట్ అందజేస్తున్న జడ్జి షమ్మీపర్వీన్‌సుల్తానా బేగం - సూళ్లూరుపేటలో కోర్టులో ఓ దంపతుల కేసును రాజీ చేస్తున్న న్యాయమూర్తి కరుణకుమార్, పక్కనే పోలీసులు

గూడూరు, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): లోక్‌అదాలత్ ద్వారా కేసులను సత్వరమే పరిష్కరించుకునే వీలుంటుందని ఏడవ అదపు జిల్లా జడ్జి షమ్మీపర్వీన్ సుల్తానాబేగం అన్నారు. శనివారం గూడూరు కోర్టు ఆవరణలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నచిన్న విషయాలకే కేసులు పెట్టుకుని సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోకుండా లోక్‌అదాలత్ ద్వారా రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవచ్చునన్నారు. లోక్ అదాలత్‌లో బ్యాంకులు, రుణ గ్రహీతల కేసులను సమర్థవంతంగా పరిష్కరించడంలో చొరవ చూపుతున్న సీనియర్ న్యాయవాది వెంకటేశ్వరరావు సేవలను గుర్తించి సన్మానించారు. సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట: లోక్‌అదాలత్‌లో ఇరువర్గాలకూ న్యాయం జరుగుతుందని నెల్లూరు కోర్టు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కరుణ్‌కుమార్ అన్నారు. నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం ఆయన ఆధ్వర్యంలో లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 613 కేసులను పరిష్కరించారు. వివిధ కేసుల్లోని బాధితులకు రూ.3,23,130 నష్టపరిహారంగా చెల్లించేలా ఆదేశించారు.

సూళ్లూరుపేట: పట్టణంలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో నెల్లూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కరుణకుమార్ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ జరిగింది. మొత్తం 1,223 కేసులు పరిష్కారమయ్యాయి. కార్యక్రమంలో న్యాయవాదులు, సీఐ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

తడ, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. మండల పరిధిలోని కొండూరు పంచాయతీ సుందరపురం గ్రామానికి చెందిన తొప్పాని అంకయ్య కుటుంబ సభ్యులు గురువారం ఉదయం ఇంటికి తాళం వేసి గుంటూరుకు బయలుదేరి వెళ్లారు. అదేరోజు రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. తలుపులు తెరిచి ఉండడంతో శుక్రవారం సాయంత్రం సమయంలో చుట్టుపక్కల వారు ఇంటి యజమానికి సమాచారం అందించారు. ఆయన హుటాహుటిన గుంటూరు నుంచి ఇంటికి చేరుకున్నారు. తాళాలు పగలగొట్టి ఇంట్లో వస్తువులు చిందరవందరగా ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. బీరువాలో ఉన్న రూ.70 నగదు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్ల వెళ్లినట్లు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన టెన్త్ ప్రశ్నపత్రాలు

కోట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ప్రశ్నపత్రాలు శనివారం కోట పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. చిట్టమూరు, కోట ఎంఈవోలు కృష్ణయ్య, మస్తానయ్య ఆధ్వర్యంలో పదో తరగతి సెట్-1 ప్రశ్నపత్రాలను పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచారు. ఈనెల 17నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. కోట, విద్యానగర్‌లోని బాలబాలికల ఉన్నత పాఠశాలు, అంబేడ్కర్, మహాత్మాజ్యోతిబా పూలే, చిట్టేడులోని యానాదుల గురుకుల పాఠశాలలను పదో తగరతి పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేసినట్లు ఎంఈవో మస్తానయ్య తెలిపారు.

మృతుల కుంటుంబాలకు ఆర్థిక సాయం

పెళ్లకూరు, మార్చి 8 (ఆంధ్రజోతి): పెళ్లకూరు మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన కట్ల రమణమ్మ, దామతోటి తిరుపాలు రేణిగుంట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. వారిద్దరూ మెగా ఇంజినీరింగ్ సంస్థ కూలీలు కావడంతో ఆ సంస్థ యాజమాన్యం ఒకొక్కరికి రూ.12 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఆ చెక్కులను బాధిత కుటుంబాలకు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం శనివారం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, స్వర్ణముఖినది ఆనకట్ట ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, బంగారంపేట సర్పంచు నాగేంద్రప్రసాద్‌రెడ్డి, నాయకులు మదన్ మోహన్‌రెడ్డి, సిద్ధులయ్య నాయుడు, ఉదయ్‌కుమార్ నాయుడు, నరేంద్ర నాయుడు, పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ప్రారంభం

నాయుడుపేట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో బస్సును నాయుడుపేట ఆర్‌అండ్‌బీ బంగ్లాలో శనివారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూళ్లూరుపేట ఆర్టీసీ డిపోకు మూడు కొత్త బస్సులు మంజూరయ్యాయని, ఇందులో ఒక బస్సును సూళ్లూరుపేట - తిరుపతి మార్గంలో ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి, నెలవల రాజేష్, మున్సిపల్ వైస్‌చైర్మన్ రఫీ, పార్థసారధి, మైలారి రాజశేఖర్, మాజీ ఎంపీపీ కన్నెమ్మ, కట్టా రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న కారు
ఒకరి మృతి, మరొకరికి గాయాలు





సతీష్‌కుమార్ (ఫైల్‌ఫొటో), గాయపడిన శిరీషారెడ్డి

పెళ్లకూరు, మార్చి 8 (ఆంధ్రజోతి): అదుపు తప్పిన కారు డివైడర్‌ను ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. మండలంలోని తాళ్వాయిపాడు వద్ద 71వ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల మేరకు... బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న ఎంపీ సతీష్ కుమార్(40), శిరీషారెడ్డి గుడివాడకు బయలుదేరారు. తాళ్వాయిపాడు సమీపంలో జాతీయ రహదారి వంతెన వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో సతీష్‌కుమార్‌కు తీవ్ర గాయాలు కాగా, శిరీషారెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ నాగరాజు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సతీష్‌కుమార్ మృతి చెందాడు. శిరీషారెడ్డిని మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రైవేట్ బస్సును ఢీకొన్న లారీ
ఇద్దరికి గాయాలు

పెళ్లకూరు, మార్చి 8 (ఆంధ్రజోతి): ఆగివున్న ప్రైవేట్ బస్సును లారీ ఢీకొనడంతో ఇద్దరు గాయాలైన ఘటన మండలంలోని పెన్నేపల్లి 71వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది.. పోలీసుల సమాచారం మేరకు... శుక్రవారం రాత్రి బెంగళూరు నుంచి నెల్లూరుకు వెళ్తున్న ప్రైవేట్ బస్సు పెన్నేపల్లి వద్ద ప్రయాణికులను దింపేందుకు ఆగింది. అదే సమయంలో వెనుక వస్తున్న లారీ బస్సును ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ రవికితో పాటు బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన పర్వీన్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడాకారులకు బహుమతులు



మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేస్తున్న ఈఈ సురేంద్ర

వెంకటగిరి టౌన్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): నెల్లూరులో జరిగిన ఏపీ ఎన్జీవో జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో వెంకటగిరి తాలూకా మహిళా ఉద్యోగులు ప్రతిభ చూపారు. ఇరిగేషన్ శాఖలో పనిచేస్తున్న ఎల్.కృష్ణకుమారి, పసుపులేటి హరిప్రియ జట్టు షటిల్ బ్యాడ్మింటన్‌లో మొదటి స్థానంలో నిలిచింది. అలాగే వంద మీటర్ల పరుగు పందెంలో కృష్ణకుమారి మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. వీరికి ఇరిగేషన్ ఈఈ సురేంద్ర శనివారం బహుమతులు అందజేశారు.

లక్ష్మీనరసింహస్వామికి పూజలు

చిల్లకూరు, మార్చి 8(ఆంధ్రజ్యోతి):కలవకొండ గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, సాయంత్రం పల్లకీసేవ జరిపారు.









చిల్లకూరు, సూళ్లూరుపేటలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం - సూళ్లూరుపేటలో మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానిస్తున్న సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడు - మహిళా ఉద్యోగులతో అపాచీ పరిశ్రమ జీఎం ముత్తుగోవిందస్వామి

మహిళలకు సన్మానం

సూళ్లూరుపేట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్‌లో పనిచేసే మహిళా పోలీస్ సిబ్బందిని శనివారం సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో సన్మానించి చీరలు బహూకరించారు. ఏఎస్ఐ రజనీ, సిబ్బంది పి.అలేఖ్య, ఆర్.దేవసేన, వి.కవిత, ఎస్.నాగూరమ్మను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రామ్మూర్తి సిబ్బంది ఉన్నారు.

ఓజిలి: మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. వెలుగు ఏపీఎం పద్మమ్మ అధ్వర్యంలో పొదుపు గ్రూపుల సభ్యులు, సీసీలు, వీవోఏలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

కోట: మండలంలోని విద్యానగర్ ఎన్‌బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు జరిగాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ రాజేష్, మహిళా విభాగాధిపతి డాక్టర్ వల్లీదేవి ఆధ్వర్యంలో మహిళా అధ్యాపకులు, విద్యార్థినులకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ గాదే శ్రీనివాస్, ఆయా విభాగాల అధిపతులు, మహిళలు పాల్గొన్నారు.

చిల్లకూరు: పారిచెర్లవారిపాళెం జడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయరాలను సన్మానించారు. హెచ్ఎం చంద్రశేఖర్, చంద్రవదన, షకీలా, ఆదిలక్ష్మి, నాగభూషణమ్మ, సంధ్యారాణి, ప్రభావతమ్మ, లత, వ్రజేంద్రరెడ్డి, శివరామరెడ్డి, సుధాకర్, డీవీ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈఎస్ఐ ఆస్పత్రి గైనకాలజిస్ట్ శైలజ ముఖ్యఅతిథిగా విచ్చేసి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, జీజేఎస్ రాజశేఖర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

దొరవారిసత్రం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దొరవారిసత్రం స్టేషన్‌లో పనిచేసే మహిళా పోలీసులను నాయుడుపేట రూరల్ సీఐ సంఘమేశ్వరరావు, ఎస్ఐ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే దొరవారిసత్రం జడ్పీ హైస్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

తడ: మండలంలోని తడకండ్రిగ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సురేంద్ర, కాసింగాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రఘురామయ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కారూరు సర్పంచు, మహిళా ఉపాధ్యాయులు, సిబ్బందిని సన్మానించారు. అలాగే మాంబట్టు సెజ్‌లోని అపాచీ పరిశ్రమలో జీఎం ముత్తుగోవిందస్వామి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళా ఉద్యోగులు కేక్ కట్ చేశారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు మోహన్, బాను తదితరులు పాల్గొన్నారు.